


తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 13 ఫిబ్రవరి 2025 | పేజీలు-24

# నూతన బస్టాండ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య

## - మహాలక్ష్మి స్కీమ్ తో మహిళలకు ఆర్థిక స్వాతంత్రం

## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):**



చేవెళ్ల ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. 6 కోట్ల నిధులతో అధునాతన సౌకర్యాలతో మాడ్రన్ బస్టాండ్ ను బుధవారం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. పూజ కార్యక్రమం అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి చొరవతోనే బస్టాండ్ ఏర్పాటు చేశానన్నారు. నూతన బస్టాండ్ ను 2.2 ఎకరాలో 18 నెలల కాలంలో పూర్తి చేశామని ఈ బస్టాండ్ కు హెచ్ఎండిఏ నుంచి 6 కోట్ల నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. త్వరలో ఇందులో గ్రీనరీ ఏర్పాటు చేస్తామని పాత భవనాన్ని కూడా తొలగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యార్థంగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. 10 ఫ్లాట్ ఫాం లు 130 బస్సులు రోజు వస్తాయని కొడంగల్ తాండూర్ వికారాబాద్ హైదరాబాద్ షాద్నగర్ యాదగిరిగుట్ట భద్రాచలం బస్సులు చేవెళ్ల నుంచి రాకపోకలు కొనసాగిస్తున్నాయని 47 వేల మంది రోజు ప్రయాణం చేస్తారని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహాలక్ష్మి స్కీమ్ తో మహిళలకు ఆర్థిక స్వాతంత్రం లభించింది అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఎక్కడలేని విధంగా నూతన మాడ్రక్ బస్టాండ్ నిర్మించామని తెలియజేశారు. ఈ ప్రాంతం నుంచి కూరగాయలు పండ్లు పండించే రైతులు ఉన్నారు కాబట్టి అన్ని గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఆలూరు గేటు వద్ద ఎక్స్ప్రెస్ బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. అలాగే చేవెళ్లలో బస్ డిపో ఏర్పాటు చేయాలని దీనికోసం సీఎంని కలిసి బస్ డిపో గురించి మాట్లాడుతానన్నారు.

- మిగతా2లో

# సీసీరోడ్ల నిర్మాణంలో నాణ్యతకు పాతం

## –కొరవడిన ఏఈ పర్యవేక్షణ.

**నాగిరెడ్డిపేట్ ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల్లో భాగంగ చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులలో అధికారుల పర్యవేక్షణ కరువవుతుండంతో కాంట్రాక్టర్ లు నిర్మాణ పనులను ఇష్టానుసారంగా చేపట్టారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే నిర్మిచిన తాండూర్,బొల్లారం,ధర్మారెడ్డి,జలాల్ పూర్ గ్రామాలలో అభివృద్ధి పనులలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణపనులను చేపట్టారు. ఈ నిర్మాణ పనులను పర్యవేక్షించాల్సిన పంచాయితీ రాజ్ ఏఈ క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించకుండా అతని స్థానంలో మరోక వ్యక్తిని ప్రైవేట్ గా ఏఈ నియమించుకొని అతనిచే పనులను పర్యవేక్షితున్నాడని మండల ప్రజలు వాపోతున్నారు. ఈ నిర్మాణం జరుగుతున్న పనులలో ఆ వ్యక్తికి అనుభవం లేకపోవడంతో తాండూర్ గ్రామంలో వరద నిధుల ద్వారా చేపట్టిన సిమెంట్ పనులు ఇష్టానుసారంగా జరిగాయి. సిమెంట్ రోడ్డు వేయుటకు నాణ్యమైన ఇసుక కంకర వాడాల్సి ఉండగా ఇక్కడి పనుల్లో వాడిన ఇసుకలో మట్టి గులక రాళ్లతో నిండిన ఇసుకను వాడి రోడ్డు వేశారు. తద్వారా రోడ్డు నాణ్యత లోపించి ఎక్కువ కాలం





ఉండాల్సిన రోడ్డు త్వరగా పగుళ్లు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని ప్రజలు అనుకొంటున్నారు. పీఆర్ ఏఈ పర్యవేక్షణ లోపించడం వల్ల గతంలోనే ఉన్న బీటీ రోడ్డు పై ఆరు అంగుళాలు ఎత్తున సిమెంట్ రోడ్డు వేశారు. దీనికి తోడు సిమెంట్ రోడ్డుకు రెండు వైపులా కూడ మొరం నేటికి వేయలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఉన్నతిధికారులు స్పందించి జరబోయే నిర్మాణ పనులను అధికారుల పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నూతన బస్టాండ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య





-మొదటిపేజీ తరువాయి

**చేవెళ్ల ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):**

ఆర్టీసీ జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ... ఈ బస్టాండ్ రోజు 130 బస్సులు 430 ట్రిప్పులు తిరుగుతూ ప్రయాణికులను వాళ్ళ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరవేస్తున్నాయని తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీకి సపోర్ట్ చేస్తూ ప్రైవేట్ వాహనాల వైపు మొగ్గు చూపకుండా సురక్షిత ప్రయాణాన్ని అందించి ఆర్టీసీలో ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ముడిమ్యాల పిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు పామెన దవల్ గారి గోపాల్ రెడ్డి, రావులపల్లి శ్రీనివాస్ యాదవ్, పడాల ప్రభాకర్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, పీసీసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గుడిమల్కాపూర్ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, నర్సింలు, రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు జనార్ధన్, గణపురం నరేందర్, మండల కార్యదర్శి ఎర్రగోపాల్ యాదవ్, ఆర్టీసీ అధికారులు పోలీస్ సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పౌరసరాఫరాల పంపిణీ చక్కెర కు చీమల పుట్ట..





**-రేషన్ షాపుల్లో చక్కెర ను తింటున్న చీమలు...?**
**-అధికారుల పర్యవేక్షణ శూన్యం..?**
**-షుగర్ ను మింగేస్తున్న డీలర్లు..?**
**-గత మూడు నెలలుగా ఇదే తంతు...?**
**-ఏఏవై కార్డులపై అవినీతి ఆరోపణలు ...?**
**-ఈపాస్ మెషిన్లలో పంపిణీ చూపిస్తున్న వైనం?**
**-లబ్ధిదారులకు బురిడీ కొట్టించి చేస్తున్న మోసం...?**

**రామారెడ్డి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)**

పట్టించుకునే వారు లేక అస్తవ్యస్తంగా తయారైన పౌరసరఫరాల శాఖ..? పేరుకే ఈ శాఖ చేసేదేమీ లేక పర్యవేక్షణ కరువై రోజు రోజుకు పేట్రేగిపోతున్న దళారులు, గత మూడు నెలలుగా ఏఏవై కార్డులపై వస్తున్న షుగర్ ను లబ్ధిదారులకు ఇవ్వకుండా సొంతానికి వాడుకొని లబ్ధిదారులకు మొండి చేఇ చూపిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ? ఈ యొక్క వ్యవస్థ సరిగ్గా ఉంటే డీలర్లు సరిగా ఉంటారని లబ్ధిదారుల ఆవేదన, వాస్తవంగా చెప్పాలంటే పేదరికం పరదోళనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానంతో పేదరిక నిర్మూలన నిర్మూలించాలని ఆశయంతో గొప్ప దృక్పథంతో ప్రవేశపెట్టిన రేషన్ షాపులను సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత పౌరసరాఫరాల శాఖతోపాటు, మండల స్థాయిలో పర్యవేక్షించే రెవెన్యూ అధికారులు కూడా బాధ్యత విస్మరించి చేతులు దులుపుతున్న వైనం. తనిఖీలు లేక రోజురోజుకు అవినీతి ఆరోపణలు మరెన్నో..? చూడాల్సి వస్తుందో, ప్రభుత్వం డీలర్లను నియమిస్తే, వారు చేయాల్సింది ప్రభుత్వం కేటాయిస్తున్న వస్తువులను లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన బాధ్యత ఈ బాధ్యతను విస్మరించి కొందరు రేషన్ డీలర్ లు అక్రమాలకు పాల్పడుతూ చూసి చూడనట్లు అధికారుల అండదండలతో కుమ్మక్కైనట్లు సమాచారం ముఖ్యంగా లబ్ధిదారులకు అందాల్సిన చక్కర ఏఏవై కార్డులకు గత మూడు నెలల నుండి షుగర్ ను లబ్ధిదారులకు ఇవ్వాలని ప్రభుత్వం కేటాయించిన షుగర్ లబ్ధిదారులకు మాత్రం ఇచ్చిన దాఖలాలు లేవు..? ఈ విషయంపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారు. ఇలాంటి డీలర్ల పై ఎలాంటి చర్యలు చేపడతారు. వీరిపై రెవెన్యూ ఆక్ట్ తీసుకుంటారా లేదా, లేక రేషన్ డీలర్ షాపులను సీజ్ చేస్తారా వేచి చూడాల్సిన పరిస్థితి పౌరసరారాల శాఖ అధికారుల పై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు..? ఈ గత మూడు నెలల షుగర్ పంపిణీ చేయక ఏమైనట్లు..? లబ్ధిదారులకు ఇవ్వకుండా ఈపాస్ మెషిన్లలో పంపిణీ చేసినట్లు చూపిస్తున్న వైనం? గత మూడు నెలలుగా డీడీలు కట్టి రేషన్ డీలర్ లు షుగర్ తీసుకున్న వైనం అధికారుల తనిఖీలు లేక ఫిర్యాదుల బాక్సులను లబ్ధిదారులకు కనిపించకుండా ఎక్కడో మూలన పడేయడం పరిపాటిగా మారింది. లబ్ధిదారులకు అధికారుల ఫోన్ నెంబర్లు కనిపించకుండా బోర్డుల పైన ఫోన్ నెంబర్లు లేకపోవడం పై మతలబ్ ఏంటి? దీనిపై జిల్లా పాలన అధికారి ఎలాంటి చర్యలు తీసుకుంటారు అని లబ్ధిదారులు వేచి చూస్తున్నా వైనం?

స్థానిక తహసిల్దార్ సువర్ణ ను వివరణ కోరగా...?

ఇట్టి విషయంపై లబ్ధిదారులకు అందాల్సిన షుగర్ ఏఏవై కార్డు దారులకు ప్రభుత్వ గత మూడు నెలల నుండి పంపిణీ చేయాలని,కేటాయించిన,కొందరు డీలర్లు మాత్రం పంపిణీ చేయకపోవడంపై తాసిల్దార్ ను "ప్రజా జ్యోతి" వివరణ కోరగా మాట దాట చేశారు. మాకు ఏం తెలవదు, పౌరసరాపరాల శాఖ కు సంబంధించిన విషయం, ఏదైనా సమాచారం ఉంటే రేషన్ ఎన్ఫోర్స్మెంట్ వాళ్లను వివరణ తీసుకోండి. వారిని సమాచారం అడగండి అని మాట దాటవేశారు. మండల తాసిల్దార్ ఇలా అనడం వెనుక మతలబు ఏంటి..? అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మండల తహసిల్దార్ కు లేదా..? ఈ విషయంపై ఉన్నత అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా ఇంత జరిగిన ఈ విషయంపై, జిల్లా పౌరసరఫరాల శాఖ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తీరుపై, జిల్లా పాలన అధికారి ఎలాంటి చర్యలు తీసుకుంటారు అని లబ్ధిదారులు కోరుతున్నారు

.మిగతా పూర్తి సమాచారం రేపటి సంచికలో..!

# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన రోజు 3 మొక్కలు నాటాలి: మాజీ శాసనసభ్యులు ఎం భూపాల్ రెడ్డి



**కల్హేర్. 12. ఫిబ్రవరి ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం ఖానాపూర్ గ్రామంలోని నివాసంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి, మండల కల్హేర్. నారాయణఖేడ్ సిర్గాపూర్. కంగిటి నాయకులతో కలిసి వృక్షార్చన కరపత్రాలను విడుదల చేశారు. ఫిబ్రవరి 17న మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భూపాల్ రెడ్డి చెప్పారు. ప్రతిఒక్కరూ ఫిబ్రవరి జన్మదినంరోజు 3 మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కరపత్ర విడుదల కార్యక్రమంలో రమేష్, సంజీవ్, రాజు, మనోజ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ం

# భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు



**యాచారం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**

తక్కల్లపల్లి, కొత్తపల్లిలో నెలకొన్న శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టపై శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 9 నుండి నేటి వరకు ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. బుధవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం (పెద్దతేరు)తోపాటు శ్రీ సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు ఆధ్యాత్మిక భక్తి భావం సంతరించుకోగా భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. అశేషంగా పాల్గొన్న ప్రజలు, భక్తజన సందోహం శ్రీ గోదాదేవి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని పూజల్లో పాల్గొని అన్న వితరణ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులతో పాటు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న అటవీ అధికారులు

**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):**

లింగంపేట్ మండలంలోని కన్నపూర్ గ్రామ శివారులో అనుమతి లేకుండ తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్టు నాగిరెడ్డిపేట్ ఫారెస్ట్ రేంజ్ అధికారి వాసుదేవరావు తెలిపారు. బుధవారం మెదక్ జిల్లా రాజీపేట్ తండాకు చెందిన ఓ వ్యక్తి ట్రాక్టర్ లో అనుమతి లేకుండ ఇసుక తరలిస్తుండగా పట్టుకొని రేంజ్ కార్యాయలయనికి తరలించి 10 వేల రూపాయల జరిమాన విధించినట్టు ఆయన తెలిపారు. ఈయన వెంట డిఆర్వో రవికుమార్, బీవో సమ్మిరెడ్డి ఉన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



కేశంపేట ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)

కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి పోమాలపల్లి గ్రామాల మధ్య వెలసిన గుట్టపై శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి విగ్రహాలను కొండా రెడ్డి పల్లి గ్రామ నుండి దేవాలయ కమిటీ అధ్యక్షులు గ్రామ ప్రజలు ఊరేగింపుగా గుట్ట పైకి తీసుకువెళ్లారు అనంతరం స్వామి వార్ ళ్లను అభిషేకించి పూలమాలలతో అలంకరించి బుధవారం ఉదయం దంపతులు తిరిపి శెట్టి దర్శన్ భాగ్యమ్మ పల్లె బాలేశ్వర్ స్వాతి గుబ్బ అశోక్ పరిమళ సూరం అవినాష్ స్వాతి దంపతులు వేద పండితుల వేదమంత్రాలతో మంగళ వాయిద్యాలతో స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుమ్మరి సత్యనారాయణ సభ్యులు ఉడిత్యాల కలమ్మ బుర్రి అశోక్ రెడ్డి%అ% పల్లె ఆనంద్ కుమార్ పాము గోపాల్ రెడ్డి పాక్స్ డైరెక్టర్ రవీందర్ గౌడ్ పసుల లింగం మాజీ డిప్యూటీ సర్పంచ్ సూరం శ్రీనివాస్ పసులాది జగన్మోహన్ రెడ్డి శివకుమార్ కుమార్ గుప్తా కండక్టర్ సుధాకర్ వట్టెల లింగం పెబ్బే చంద్రయ్య బండ మల్లేష్ జైపాల్ రెడ్డి గౌతపురం కృష్ణయ్య ప్రేమ్ కుమార్ గౌడ్ కృష్ణ గౌడ్ దశరథ్ తో పాటు ఆయా గ్రామాల భక్తులు ప్రజలు పాల్గొన్నారు

## అక్రమ మట్టి త్రవ్వకాలు ఆపండి

**-సంగెం ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలపై తాసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతు**

కేశంపేట ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)



కేశంపేట మండలం సంగెం లావాణి పట్టా భూమి సర్వేనెంబర్ 220/10/2లో 1-20 గుంటల భూమిలో అక్రమ మట్టి తవ్వకాలపై గ్రామ రైతు సలీమా బుధవారం తాసిల్దార్ ఆజం అలీకి వినతి పత్రం అందజేశారు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు లావాణి పట్టా భూమిలో రాత్రి వేళల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్వహించి మట్టిని ట్రాక్టర్ ర్ల ద్వారా బయటకు తరలిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు చేపట్టి తవ్వకాలను నిలిపివేయాలని తాసిల్దార్ ను కోరారు.

# జేఈఈ మెయిన్స్ లో 'రెసోనెన్స్' విజయదుందుబి





**- విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సత్కారం**

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):

జేఈఈ మెయిన్స్ ఫలితాలలో 'రెసోనెన్స్' విద్యార్థులు విజయదుందుభి మొగించారు. ఈ ప్రతిష్టాత్మక పరీక్షలో జూనియర్ కళాశాలల విద్యార్థులు 53 మంది 99 పర్సంటైల్ పైగా స్కోర్ సాధించి చరిత్ర సృష్టించారు. ఈ అపూర్వ విజయాన్ని పురస్కరించుకుని రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) డైరెక్టర్ పూర్ణచంద్ర రావు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను మాధాపూర్ రెసోనెన్స్ జూనియర్ కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెసోనెన్స్ మరోసారి చరిత్ర సృష్టించిందన్నారు. అత్యుత్తమ ఫలితాలతో మ్మెదటి స్థానంలో నిలిచిందన్నారు. మా విద్యార్థుల కృషి, పట్టుదల,అంకితభావంతో దేశంలోని అత్యంత క్లిష్టమైన పోటీ పరీక్షలలో ఒకటైన జేఈఈ మెయిన్స్‌లో అసాధారణ విజయాన్ని సాధించారన్నారు.ఈ ఘనత విద్యార్థుల కృషితో అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత, మాపై విశ్వాసం ఉంచిన తల్లిదండ్రుల మద్దతుకు నిదర్శనం అన్నారు. ఈ అద్భుత విజయంతో రెసోనెన్స్ విద్యా ప్రామాణికత, ఉత్తమ విద్యాబోధన విధానాలపై ఉన్న నిబద్ధత మరోసారి రుజువైందన్నారు. మా సమగ్ర పాఠ్యాంశాలు, నిపుణుల మార్గదర్శకత, బోధన విధానం మా విద్యార్థులు అత్యున్నత స్థాయిలో ప్రదర్శన ఇవ్వడానికి ప్రేరేపించాయని చెప్పారు. ఇది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గర్వించాల్సిన విషయం అన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనన్నారు. మా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్‌లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఐఐటీలు, ఎన్ఐటీలలో ప్రవేశాలు పొందాలని ఆశిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా అత్యుత్తమ ప్రమాణాలతో విద్యార్థులను విజయపథంలో నడిపించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. రెసోనెన్స్ రాజస్థాన్‌లోని కోటాకు చెందిన జాతీయ స్థాయి విద్యా సంస్థ. 2001లో ఆర్కే వర్మ (ఐఐటీ మద్రాస్) దిశానిర్దేశంలో స్థాపించబడింది. గత రెండు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా విస్తరించింది. తొమ్మిది లక్షలకు పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది. ఇప్పటివరకు 3,00,000 పైగా ఐఐటీ, ఎన్ఐటీ, మెడికల్ ర్యాంకర్లను తయారు చేసి, భారతదేశంలోని అత్యంత నమ్మకమైన కోచింగ్ సంస్థలలో ఒకటిగా నిలిచింది.రెసోనెన్స్ హైదరాబాద్ నగరంలోని అత్యుత్తమ ఇంటర్మీడియట్ కాలేజీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఇది జేఈఈ (మెయిన్స్ %డ% అడ్వాన్స్‌డ్) కోసం ఎంపీసీ, నీట్, బైపీసీ కోచింగ్‌తో పాటు ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తుంది. విజయవంతమైన ట్రాక్ రికార్డ్, నిపుణులైన అధ్యాపక బృందం, ఐఐటీ, ఎన్ఐటీ, ఏఐఐఎంఎస్ ఇతర ప్రతిష్టాత్మక సంస్థల్లో ప్రవేశాలు పొందేందుకు ప్రత్యేక మార్గదర్శకత్వం కలదు. విద్యార్థుల భవిష్యత్తును రూపుదిద్దే ఉత్తమ కోచింగ్, మార్గదర్శకత అందించే విశ్వసనీయ సంస్థగా రెసోనెన్స్ హైదరాబాద్ ముందుకు సాగుతుంది.

# సర్వమతాల సారాంశం ఒక్కటే





**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు/ప్రజాజ్యోతి

విశ్వంలోని అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతి ఒక్కరు పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధిలోని శివనగర్ గ్రామంలో గల ఏర్పాటు చేసిన జామియా మదర్సా 84 వ వార్షిక ఉత్సవంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరు.పొందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని అన్ని మతాల ప్రార్థన మందిరాలు నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడం జరిగిందని గుర్తు చేశారు. సొంత నిధులతో ఆలయాలు, చర్చిలు, మసీదులు నిర్మించి దైవచింతనను పెంపొందించామని తెలిపారు. భవిష్యత్తులోను అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అప్పనహస్తం సీఎంఆర్ ఫ్ నిధులు





-కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు/ప్రజాజ్యోతి

ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అప్పన్న హస్తం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు బుధవారం రోజు నియోజవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు తన నివాస గృహంలో సుమారు తొమ్మిది లక్షల విలువచేసే చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం,ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు,పూర్తి పారదర్శకతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో బీరంగూడ ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,నాయకులు శివానందం,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# గల గల పారుతున్న "గోదావరిలా"





-వ్యాపార రంగంలో రాణించాలి...

-షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

-బైపాస్ లోని "గోదావరి హెూటల్" ను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్..

-ప్రారంభోత్సవానికి హాజరైన పుర ప్రముఖులు, జర్నలిస్టులు...

నందిగామ, ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):

నేటి యువత అన్ని రంగాలతో పాటు వ్యాపారి రంగంలో సైతం రాణించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్ నగర్ బైపాస్ లోని కేశంపేట రోడ్ లో గోదావరి రెస్టారెంట్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రెస్టారెంట్ నిర్వాహకులు తిరుపతి యాదవ్, లక్కాకుల రమేష్ కుమార్ లతో కలిసి ప్రత్యేక పూజలు చేసి రెస్టారెంట్లో మొదటి బోని చేసి యజమానికి గల గల పారే గోదావరిలా శుభం కలగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యాపార రంగంలో దినదిని అభివృద్ధి చేదుతూ ప్రయాణికులకు, కష్టమర్లకు నాణ్యమైన, వంటగలను అందించి వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలన్నారు. అదేవిధంగా స్థానిక జర్నలిస్టులు ఎండి ఖాజా పాషా కేపీ, మెయిన్



స్ట్రీమ్ అధ్యక్షులు సత్యనారాయణ, నరసింహారెడ్డి, మల్లేష్, నరేష్, రంగనాథ్, సురేష్ తదితరులు హాజరై యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నేతలు బాలరాజ్ గౌడ్, దంగు శ్రీను, ముబారక్, నడికూడా యాదగిరియాదవ్, బెంది దుశాంత్ రెడ్డి, విశ్వం, బస్వం, కొంకల చెన్నయ్య తదితరులు ఉన్నారు.

## శివ స్వాముల అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్న అందె బాబయ్య



నందిగామ, ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):



షాద్ నగర్ పట్టణంలోని బైపాస్ వద్ద ఉన్నటువంటి మైసమ్మ దేవాలయం దగ్గర ఈరోజు మధ్యాహ్నం అందె బాబయ్య గారి ఆధ్వర్యంలో శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనే స్వయంగా అందరికీ భోజనం వడ్డించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం మహా దానమని పురాణాలు చెబుతున్నాయి. ఈ పవిత్ర సేవలో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. స్వాముల ఆశీస్సులతో మరింత సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నాను" అని అన్నారు. స్వాములు ఉద్దేశించి మాట్లాడుతూ.. "భక్తుల సహకారంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించేందుకు తాము కట్టుబడి ఉన్నామని, సామాజిక సేవలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని" ఈ మహా అన్నదాన కార్యక్రమంలో వందలాది భక్తులు పాల్గొని స్వచ్ఛమైన ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ స్వాములు ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో రఘునాథ్ యాదవ్, ప్రశాంత్ ముదిరాజ్ శ్రీధర్ వర్మ,రవి నాయక్,వెంకటేష్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడు సూద యాదయ్య మనుమరాలు తొట్టెల ఫంక్షన్ లో పాల్గొన్న పార్టీ యువ నేత పట్నం అవినాష్ రెడ్డి



షాబాద్ ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి)

షాబాద్ మండలంలోని మద్దూర్ శ్రీ బాలాజీ గార్డెన్ లో నిర్వహించిన హైతాబాద్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సూద యాదయ్య మనమరాలు తొట్టెల ఫంక్షన్ లో బీఆర్ఎస్ పార్టీ యువనేత పట్నం అవినాష్ రెడ్డి గారు పాల్గొన్నారు.

# 15న సేవాలాల్ జయంతికి అధికారిక సెలవు ప్రకటించాలి

**-లంబాడీల(బంజారా) ఐక్యవేదిక(లైవ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్**

**ముషీరాబాద్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :**



ఈనెల 15న బంజారా(లంబాడీల) ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారిక సెలవు ప్రకటించాలని కోరుతూ బుధవారం కమాండ్ కంట్రోల్ లో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశ ప్రాంగణంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లు లంబాడీల(బంజారా) ఐక్యవేదిక(లైవ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క సంత్ శ్రీ సేవాలాల్ జయంతి సెలవు గూర్చి వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్చించి జయంతికి సెలవు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగ సంఘాల నాయకులు బోడ భద్రు నాయక్, లైవ్ ముఖ్య సమన్వయ కర్త గుగులోత్ రమేష్ జాదవ్, కన్వీనర్ రాందాస్ నాయక్, రాష్ట్ర ఆర్గనైజర్ కన్వీనర్ గుగులోత్ ప్రవీణ్ నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

# పివిఆర్ ఐనాక్స్ మల్టీప్లెక్స్ లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**– సిఐటియు డిమాండ్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం లోని నెక్సస్ మాల్ లో పివిఆర్ ఐనాక్స్ డ్యూటీ మేనేజర్ మహేందర్ కి తెలంగాణ సినిమా థియేటర్ ఎంప్లాయిస్ యూనియన్ తరపునుంచి సమస్యల పరిష్కారానికి మెమొరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ పి వి ఆర్ ఐనాక్స్ సినిమా మల్టీప్లెక్స్ లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చాలా సమస్యలు యూనియన్ దృష్టికి వచ్చాయని ముఖ్యంగా మహిళలపై, పై పొజిషన్ ఇవ్వడంలో వ్యత్యాసాలు వారి ఇష్ట రీతిన వ్యవహరిస్తున్నారని యూనియన్ కి దృష్టికి రావడం జరిగిందన్నారు. ముఖ్యంగా అతి తక్కువగా మాన్ పవర్ మైంటైన్ చేస్తూ ఉన్న ఎంప్లాయిస్ మీద పని ఒత్తిడికి గురి చేస్తున్నారని కావున ఐనాక్స్ మల్టీప్లెక్స్ యాజమాన్యం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రత్యేక పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సిఐటియు యూనియన్ నాయకులు శంకర్ మల్లేష్, తెలంగాణ సినిమా థియేటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షుడు ఎన్ మారన్న, రాష్ట్ర కార్యదర్శి అరుణ్, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, అశోక్, నరసింహ రాజు, చలం, నాగరాజు, భరత్, శశిధర్ రెడ్డి, మురళి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలకు నిలయంగా మారిన శ్రీరామ్ నగర్ ఏ, సి బ్లాక్ లు

**-ఉదాహరణకు శ్రీ రామ్ నగర్ లోని C బ్లాక్ లో గల ప్లాట్ నెంబర్ 243 ప్లాట్ నెంబర్ 734,735**

**-జిహెచ్ఎంసి సర్కిల్ 20 ఏసిపి దయతో అనుమతులకు మించి అదనపు అంతస్తులు**


**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి12 (ప్రజాజ్యోతి):**





సర్కిల్ 20 టిపిఎస్ ని అక్రమ కట్టడాల గురించి అడగగా నేను ఒక నెల అయితే రిటైర్ అయితాను నాకు ఏమీ తెలియదు అంటున్నాడు ఈ సందర్భంగా నేను టౌన్ ప్లానింగ్ సర్కిల్ 20 ఏసిపి ని ఒకటే అడుగుతున్నాను తమరు ఎన్ని ఫిర్యాదులు చేసిన గాని అక్రమ కట్టడాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు సమంజసమే కానీ రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఎనిమిది అంతస్తులు వేస్తున్నారు.తమరు బిల్డర్లు పెట్టే ప్రలోభాలకు గురి అయ్యి ఎలాంటి చర్య తీసుకుంట లేరు కానీ భవిష్యత్తు తరాలకు ఎంత అన్యాయం జరుగుతుందో తమరు కొంచమైనా ఆలోచిస్తున్నారా ఎందుకంటే ఇక్కడ వేసిన డ్రైనేజ్ పైపులు కానీ రోడ్లు కానీ దాదాపు పదివేల మంది నివసించే విధంగా ప్లాన్ చేసి వేసినారు కానీ ఇప్పుడు ఇలా అక్రమ కట్టడాలు కడతా ఉంటే ఉదాహరణకు ఎస్ ం 2 ఇంట్లో 20 మంది నివసిస్తే ఇదే ఎస్ ం 8 ఇంట్లో 100 మంది నివసిస్తారు వీరికి సంబంధించిన బైకులు గాని వీరికి సంబంధించిన బాత్రూములు గాని మౌలిక సదుపాయాలు ఎంత అవసరమో తమరు ఒక్కసారైనా ఆలోచించారా తమరు ప్రలోభాలకు గురి అయ్యి అదన్నపు ఫ్లోర్ ఏపీచుకోండి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు కానీ ఇక్కడ వేసిన డ్రైనేజీని పెంచండి రోడ్లను పెంచండి జి ం 2 అనుమతి ఉన్న ఇల్లులకు 30 ఫీట్ల రోడ్డు సరిపోతుంది కానీ జి ప్లస్ 8 అనుమతి ఉండాలి అంటే దాదాపు 60 ఫీట్ల రోడ్డు అవసరం తమరు ఇట్టి రోడ్డును పెంచండి,ఇప్పుడు ఉన్న డ్రైనేజీ పైపులు ఒక ఫీట్ నుండి రెండు ఫీట్ల వరకు ఉన్న డ్రైనేజీ సరిపోతుంది కానీ తమరి దయతో వేస్తున్న ఎనిమిది అంతస్తుల బిల్డింగ్లలో వందలాది మంది నివసిస్తే వీరికి డ్రైనేజీ అవసరం దాదాపు మూడు ఫీట్ల డయామీటర్ ఉన్న పైపులు కావాలి.మరి డ్రైనేజీని కూడా తమరు పెంచగలరని కోరుతున్నాను ఎలక్ట్రిసిటీ మంజీరా వీటన్నిటి సైజులు పెంచి తమరు ఎనిమిది అంతస్తులు వేపిచ్చినచో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.భవిష్యత్తులో మౌలిక సదుపాయాలు లేకుంటే ప్రజలు దుర్భరమైన జీవితాలు గడపాల్సి వస్తుంది కాబట్టి వెంటనే తమరు కొత్తగా వేస్తున్నటువంటి అక్రమ కట్టడాలను వెంటనే నిలిపివేయగలరని ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న మీ మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేస్తున్నాడు మీరు ఎంత తొందరగా డ్రైనేజీ రోడ్లు వెడల్పు చేస్తారో ఆ తరువాత అక్రమ కట్టడాలు వేయించగలరని తమరితో మనవి చేసుకుంటున్నాను అని మిద్దెల మల్లారెడ్డి అన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న బోయినపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రమోత్సవాలు



**-గాయశాలలో చేస్తున్న పూజలను తిలకిస్తున్న భక్తులు ..**

**-యాగశాలలో ప్రత్యేక పూజలు చేస్తున్న వేద పండితులు ..**



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ . 12 . (ప్రజా జ్యోతి ).**

సికింద్రాబాద్ కంటోంమ్నెట్ పరిధిలోని బోయినపల్లి న్యూ సిటీ కాలనీ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయ 23 వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాకుంభస్థాపన కుంభరాధన ధ్వజారోహణం తో వరంగల్ కు చెందిన వేద పండితులు ముండుంబై రంగనాథ చారి బృందం వేదపండితుల వేదమంత్రాలు , మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ప్రారంభంకావడం జరిగింది , భక్తులు శ్రీమన్నారాయణ. జై శ్రీమన్నారాయణ అంటూ పెద్ద ఎత్తుల నామస్మరణ చేశారు. కంటోంమ్నెట్ ప్రాంతం లో అత్యంత ప్రాచీనమైన, మహిమాన్వితమైన ఆలయంగా పేరొందిన బోయినపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆ దేవదేవుడు 23 సంవత్సరాల క్రితం కొలువైనాడు . రోజూ పెద్ద సంఖ్యలో దర్శించుకునే భక్తులు క్షణ కాలమైన స్వామిని చూడగలిగితే చాలంటూ భక్తులు ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి స్వామి దర్శనానికి వస్తుంటారు. అయితే బ్రహ్మోత్సవాల సమయంలో మాత్రం ఈ సంఖ్య రెట్టింపవుతుంది. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని బ్రహ్మోత్సవాలకు సర్వం గ సుందరంగా రంగురంగుల పూలు విద్యుత్ దీపాలతో అలంకరించారు , ఆలయ ప్రధాన రహాదారులలో పచ్చని తోరణాలతో స్వాగత తోరణాలను ఏర్పాటు చేసారు , బుధవారం బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యక పూజలు ,మహా హారతి , సాయంత్రం 7 గంటలకు వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు అంతరం భక్తులకు అన్నదాన మహా ప్రసాదం నిర్వహించారు , ఆలయంలో ఈనెల 15 వరకు 5 రోజుల పటు వేడుకలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి వార్షిక బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా సేనాధిపతి ఉత్సవం, వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టం జరిగింది. ఆలయానికి వసుభక్తులకు ఎలాంటి ఇబంధులు కలుగకుండా నిర్వాహకులు అన్నిఏర్పాట్లు చేసారు . ఉత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం జరుగనున్న స్వామి వారి రథయాత్రకు భక్తులు పెద సంఖ్యలో తరలిరావాలని , ఆలయ కమిటీ , సభ్యులు వెల్లడించారు

# ఘనంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు కెపిహెచ్బి కాలనీ ఐదో ఫేస్ లో గల జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ప్రేమ కుమార్ ని జన సైనికులు, వీర మహిళలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కాలనీవాసులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువాలు, పూలమాలలు వేసి పూల బొకేలు ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా ప్రేమ కుమార్ తనను ఫోను ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా, వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

# డిజిటల్ బోర్డు ను తప్పక వినియోగించాలి

**-డిఇఓ విజయకుమారి**



**బాలానగర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐపిఎఫ్ ట్రైనింగు కు మేడ్చల్ జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో ఐఎఫ్పీ లను సమర్థవంతంగా వినియోగించి డిజిటల్ బోధనతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టుల్లో డిజిటల్ బోర్డు వినియోగం పట్ల తగిన నైపుణ్యాలు పెంపొందించుకొని తరగతి గదిలో ప్రతి రోజూ లాగిన్ అయి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సౌమ్య సారీ రోలింగ్ అండ్ డ్రైవాష్ షాప్ ను ప్రారంభించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ విలేజ్ లో సాదా కృష్ణ, సాదా రంజిత్ కలిసి సౌమ్య సారీ రోలింగ్ అండ్ డ్రైవాష్ షాప్ ను కూకట్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ప్రారంభించి వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలనిఅన్నారు. ఈ సందర్భంగా కృష్ణ, రంజిత్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మేకల సుదర్శన్, సాదా దానయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఈ నెల 24 నుండి షాబాద్ లో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**-షాబాద్ మాజీ జడ్పీటీసి పట్నం అవినాష్ రెడ్డి**



**షాబాద్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి)**
ఈ నెల 24వ తేదీ నుండి షాబాద్ లో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు షాబాద్ మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలోని పిఆర్ఆర్ స్టేడియంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది తమ తండ్రి దివంగత నేత పట్నం రాజేందర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది స్థానిక క్రీడాకారులకు ఎక్కువ అవకాశం కల్పించేందుకుగాను నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి ఒక్కో మండలం నుంచి నాలుగు టీమ్ ల చొప్పున ఎంపిక చేస్తున్నట్లు, షాబాద్ మండలానికి కొద్దిగా ఎక్కువ అవకాశం ఇవ్వనున్నట్లు చెప్పారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు తీసుకొని రావాలని తెలిపారు. ఏ మండలానికి సంబంధించిన క్రీడాకారుడు ఆ మండలానికి సంబంధించిన టీమ్ లోనే క్రీడలు ఆడేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆధార్ కార్డు తో పాటు డ్రెస్ కోడ్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. క్రికెట్ లో మొదటి బహుమతి రూ.2 లక్షలు, రెండవ బహుమతి రూ. 1లక్ష, వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి రూ.15 వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. 24వ తేదీన క్రీడా పోటీలు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. ఈనెల 21 తేదీలోపు క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పేర్లు నమోదు చేసుకునేందుకు గాను 9849711579/ 99490 86569 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని, క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కూడా కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముక్రంఖాన్, ఇమ్రాన్, మయూర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన తలపెట్టిన ముఖ్యమంత్రి నివాసా

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి )**




మున్నూరుకాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన తలపెట్టిన ముఖ్యమంత్రి నివాసా ముట్టడి కార్యక్రమానికి మద్దతుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మున్నూరు కాపు ముఖ్య నాయకులు ముందస్తు అరెస్టు చేసి పెట్ బషీరబాగ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.కుల గణన లో మున్నూరుకాపు లను తక్కువ చూపించి మున్నూరుకాపు లను రాజకీయంగా దెబ్బతీస్తున్నారు. 5000 కోట్లతో మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి మున్నూరుకాపు లకు మంత్రి పదవి ఇవ్వాలి, 42% రిజర్వేషన్లు పెంచాలి. సర్పంచ్ ఎంపిటిసి జడ్పీటిసి స్థానాలు బిసి లకు మున్నూరుకాపు లకు ఎక్కువ స్థానాల్లో కేటాయించాలని మున్నూరుకాపు సమస్యలను తీర్చక పోతే ఫిబ్రవరి 12 న సీఎం రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడి చేస్తాం, అప్పుడు కూడా స్పందించక పోతే అడుగడుగునా మంత్రులను జిల్లాలో తిరగనివ్వం స్థానిక సంస్థల ఎలక్షన్ కాంగ్రెస్ పార్టీని బోంద పెడుతం. బారి మూల్యం భరించక తప్పదు. బహిరంగ సవాల్ దమ్ముంటే బిసిలు మున్నూరుకాపు ల సమస్యలు తీర్చాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు మామిళ శ్రీనివాస్ పటేల్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఉపాధ్యక్షులు పందిరి యాదగిరి , ప్రచార కార్యదర్శి సాయిని శ్రీనివాస్ , ముకుంద రావు , తాటి రవి కుమార్ , ప్రసాద్ నాయుడు నారాయణ తదితరుల పాల్గొన్నారు.

# కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :**
కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇండస్ట్రీ ఏరియా "ధనలక్ష్మి ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ రెడీమిక్స్ కంపెనీ" డ్రైవర్ లుగ ఇద్దరు బీహార్ కు సంబంధించిన ఉదయ్, మరొకరు ఆసీస్, డ్రైవర్ లు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది. ఏ కారణం లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, డ్రైవర్ లనీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది. డ్రైవర్ లకి గత 2023 సంవత్సరం లో మొత్తం మూడు నెలల, వేతనం ఇద్దరు డ్రైవర్ కార్మికులకు మొత్తం రెండు లక్షల రూపాయలు, రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ లని నీ ఇబ్బంది పెడుతూ పంపించేవాడు. రెడీమిక్స్ డ్రైవర్ లకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ లకి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "ధనలక్ష్మి ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్", రెడీమిక్స్ కంపెనీ వద్దకు వెళ్లి ఇద్దరు కార్మిక డ్రైవర్ లకు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ లకి మొత్తం, మూడు నెలలు వేతనం రెండు లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది. డ్రైవర్ లు ఇద్దరు ఉదయ్, ఆసిస్, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు సించిన వారిపై వారిని ప్రేరేపించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని

**–జీడిమెట్ల సీఐ మల్లేష్ కోరిన బిఆర్ఎస్ నాయకులు**




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి )**

సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్ లో శ్రీశ్రీ శ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి తల్లి 20 వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ బ్యానర్లను కాలనీ ఎంట్రన్స్ లో తొమ్మిదో తారీఖు ఆదివారం రోజున 11:30 (అర్ధరాత్రి) నుంచి 12 గంటల మధ్యలో ఆటోలలో వచ్చి చాకులతో బ్లేడ్లతో ఇష్టానుసారంగా ఫ్లెక్సీలను కోసి పారేశారు. ఇది మొదటిసారి కాకుండా గతంలో కూడా పలుమార్లు ఇదే బ్యాచ్ బ్యానర్లను కోసిన సంగతి కూడా జీడిమెట్ల సీఐ మల్లేష్ కలిసి బి. ర్. స్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, పివి భాస్కర్ రెడ్డి, ఎస్సార్ నాయక్ నగర్ కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీలు పోసిన వారిని అలాగే ప్రేరేపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని మరోసారి ఏ పార్టీ ఫ్లెక్సీలు కూడా వారు చెయ్యి వేయకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జీడిమెట్ల సిఐని కోరారు. స్పందించిన జీడిమెట్ల సీఐ మల్లేష్ మాట్లాడుతూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మాట నిలబెట్టుకుండు

**– ప్రభుత్వ బాలికల పాఠశాలకు ఫ్లోర్ మాట్స్ డొనేట్ చేసిన బిజెపి యువ నాయకులు వైభవ్ రెడ్డి**




**చేవెళ్ల ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):**

చేవెళ్ల బిజెపి యువ నాయకుడు వైభవ్ రెడ్డి మాట నిలబెట్టుకున్నాడు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కూర్చోవడానికి ఫ్లోర్ మాట్స్ అందజేస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి ఫ్లోర్ మాట్స్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వైభవ్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తు బాగు కోసం ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రినేత్ర, కాసుల ఆనంద్ గౌడ్, సందీప్, శ్రీతం రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు డ్రగ్స్ మద్యానికి బానిసలు కావద్దు






**– హ్యూమన్ రైట్స్ మండల ప్రధాన కార్యదర్శి దిమిటి రాజు**

**– సమాఖ్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**

**చేవెళ్ల ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు డ్రగ్స్ మద్యానికి బానిసలు కావద్దని సమాఖ్య హ్యూమన్ రైట్స్ మండల ప్రధాన కార్యదర్శి దిమిటి రాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో సమాఖ్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు మద్యానికి చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు.విద్యార్థినిలపట్ల లైంగిక వేధింపులు గురిచేసిన చెడుగా ప్రవర్తించిన వెంటనే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు హ్యూమన్ రైట్స్ సంస్థ సభ్యులకు సమాచారం అందించాలన్నారు. గ్రామాలలో బాల్యవివాహాలు చేస్తున్న నిరక్షరాశులు గానీ చైల్డ్ లేబర్ గాని చదువుకోవడానికి స్తోమత లేని వ్యక్తులు ఎవరైనా ఉంటే మాకు సమాచారం తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, అనిల్, ఉపాధ్యాయులు నర్సింలు వెంకటేశం జాన్సన్ వెంకటేశం జనార్దన్ రాములు మధుసూదన్, మధుకర్, చిన్నికృష్ణ సుజాత, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో రంగస్థల కళాకారుడు బింగి కుమార్ అంత్యక్రియలు

**షాబాద్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి)**





ఆధ్యాత్మిక చింతనతో రంగస్థలం కళాకారుడు భీంగి కుమార్ అంత్యక్రియలను షాద్నగర్ , దైవాల గూడా భజన మండలి టీం రంగస్థల కళాకారులు కన్నీటి పర్వతమై ఆధ్యాత్మిక చింతనతో శివనామ స్మరణ స్మరిస్తూ, ఓం నారాయణ అంటూ అంత్యక్రియలను నిర్వహించారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం నాన్ ధారా?న్ పేట్ గ్రామానికి చెందిన భింగి కుమార్ (45) గత రెండు రోజుల క్రితం బ్రెయిన్ లో నరాలు బలహీనత కారణంగా కోమాలోకి వెళ్లిపోయాడు. అనంతరం నగరంలోని సాయి కృష్ణ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా రంగస్థల కళాకారులు షాద్నగర్ కళాజ్యోతి బృందం రమేష్ విశ్వకర్మ మాట్లాడుతూ.. కళాజ్యోతి టీం సభ్యులుగా షాద్నగర్ లోనే వివిధ గ్రామాల్లో భగవంతుని కి నచ్చే విధంగా భజనలు కీర్తనలు రంగస్థలం నాటకాలు వేస్తూ భక్తి భావంతో నిరంతరం భగవంతుని నామస్మరణతో కొలిచే కళాకారుడు బింగి కుమార్ మృతి చెందడం బాధాకరమని కొనియాడారు. భగవంతుడు అతని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని అతని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు .భగవంతుని నిరంతరం కొలిచే ఆధ్యాత్మిక రంగస్థలం కళాకారుడు బింగి కుమార్ ను కోల్పోవడం కళాజ్యోతి భజన మండలికి తీరని లోటని పేర్కొన్నారు. అంత్యక్రియలకు భక్తజనం ఆధ్యాత్మిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ తల్లిని దర్శించుకున్న నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి )**

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ తల్లిని కొలిచారు.



# కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు వివేకానంద పరికించి చెరువును కూడా పరిరక్షించండి.

**–సిపిఐ నియోకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కె పి వివేకానంద నిన్న నిజాంపేట్ పరిధిలోని తుర్కా చెరువు,శ్రీరామ్ కుంట చెరువును సందర్శించి ఆ చెరువులను కాపాడాలని అధికారులను,స్థానిక నాయకులను కోరాడన్ని సిపిఐ గా ధన్యవాదములు తెలియచేస్తున్నామని అదే విదంగా నియోజకవర్గం పరిధిలోని ఇతర చెరువులను కుడా కాపాడాలని అధికారులను అదేశించాలని కోరారు.ముఖ్యంగా జగతగిరిగుట్ట,గాజులరామారం పరిధిలో 65 ఎకరలో విస్తరించిన పరికించి చెరువు గత బి ఆర్ ఎస్ హయాంలో సగం కబ్జా కాగా నేడు మిగిలి ఉన్న సగం కూడా కబ్జాకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని శాసనసభ్యులుగా పరికించి చెరువును కూడా రక్షించే బాధ్యత మీ పై ఉందని కావున వెంటనే పరికించి చెరువును సందర్శించి పరిరక్షించడానికి పనిచెయ్యాలని నేడు షాపురం నగర్ ఏఐటీయూసీ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చెయ్యడం జరిగింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరికించి చెరువును సందర్శించి అనంతరం స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కూడా కబ్జాలను ఆపుతామని,చెరువును కాపాడుతామని,కబ్జాదారులను శిక్షిస్తామని చెప్పినప్పటికి కబ్జాదారులు ఎలాంటి భయంలేకుండా పట్టపగలే




కబ్జాచేస్తున్నారని,ఆ ఫోటోలను హైడ్రా అధికారులకు పంపినప్పటికి ఎలాంటి చర్య తీసుకోకపోవడం అన్యాయమని,చెరువును కాపాడుకోవడానికి సిపిఐ నిత్యం పోరాటం చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ కార్యవర్గ సభ్యులు స్వామి,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్ ,సిపిఐ నాయకులు జగన్నాధ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఆర్వోలదే కీలక పాత్ర



**– చిన్న పొరపాటుకు తావు ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలి**

**– అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు**

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఆర్వోలదే కీలక పాత్ర అని, ఏ చిన్న పొరపాటుకు తావు ఇవ్వొద్దని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం ఆర్వోలు, ఏఆర్వోలకి ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జెడ్పిటిసి ఎన్నికల కోసం 17 మంది ఆర్వోలు, ఎంపీటీసీ ఎన్నికల కోసం 53 మంది ఆర్వోలు, మరో 53 మంది ఏఆర్వోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల ప్రక్రియ నుంచి కౌంటింగ్ వరకు ఆర్వోలది కీలకపాత్ర ఉంటుందని, ఏ చిన్న పొరపాటుకు తావు ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు నామినేషన్లు సమర్పించినప్పుడు, సంబంధిత డాక్యుమెంట్లు, వివరాలు అన్నీ సక్రమంగా ఉన్నాయో లేవో చూసుకోవాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థికి ప్రతిపాదిత వ్యక్తుల హాజరు, వారి వివరాలు, నామినేషన్ స్థానికత వివరాలు, నామినేషన్ ఫీజు సక్రమంగా తనిఖీ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో క్లరికల్ పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. తప్పనిసరిగా, అభ్యర్థుల సమక్షంలోనే స్క్రూటీని నిర్వహించాలని చెప్పారు. ఎన్నికల నిబంధనలన్నిటిని నామినేషన్ల ప్రక్రియలో తూచా తప్పకుండా పాటించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియలో కారణం లేకుండా నామినేషన్లను తిరస్కరించడానికి వీలు లేదన్నారు. నామినేషన్లను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను పేర్కొనాలని సూచించారు. గురువారం పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఆర్వోలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, శిక్షణకు వచ్చే వారందరూ సకాలంలో హాజరుకావాలని, లేనిపక్షంలో షోకాజ్ నోటీసులు జారీ చేయబడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి , ఏవో భాను ప్రకాష్, ఎన్నికల సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రోహిబిటెడ్ సమస్య కొరకు వినతి పత్రం అందజేసిన

**–నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురం వెంచర్ వారు 30సంఎఽ గా అక్కడ 100 ఇండ్లకు పైగా నిర్మించుకున్నారు ప్రస్తుతం అక్కడ నూతనంగా రిజిస్టేషన్ మరియు పర్మిషన్ కొరకు వారు ప్రయత్నించగా వారి స్థలాలు ప్రోహిబిటెడ్ లో ఉన్నాయని స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.. ప్రోహిబిటెడ్ సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రాణం కాపాడ చెయ్యి చెయ్యి కలిపిన పూర్వ విద్యార్థులు

**– కిడ్నీ సమస్యతో బాధపడుతున్న మహిళా కుటుంబానికి లక్ష 11వేలు అందజేసిన మల్కాపూర్ పూర్వ విద్యార్థులు**

**చేవెళ్ల ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):**



కిడ్నీ సమస్యతో బాధపడుతున్న మహిళ పట్ల మానవత దృక్పథంతో మల్కాపూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు చేయి చేయి కలిపి ఒక ప్రాణాన్ని కాపడ ఆర్థిక సాయం అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. చేవెళ్ల మండలం కుమ్మెర గ్రామానికి చెందిన మంగలి హరిశంకర్ భార్య శోభ కిడ్నీ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మల్కాపూర్ గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ 2000 సంవత్సర బ్యాచ్ పూర్వ విద్యార్థులు 22 మంది ఉపాధ్యాయులతో సహా 1,11,300 రూపాయలు బాధిత కుటుంబ సభ్యులకు ఇంద్రసేనారెడ్డి అందజేశారు. ఇప్పటికే బాధిత కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం అందజేశారు. మంగలి శోభ ఆరోగ్యం మెరుగుపడాలని వారు ఆకాంక్షించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

# ఎంపీటీసీ/జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి



–రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతుల నిర్వహణ.



సంగారెడ్డి , జనవరి 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :–

త్వరలో జరగనున్న ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ మాధురి జిల్లాలోని జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకుసూచించారు. బుధవారం సంగారెడ్డి జడ్పీ సమావేశ మందిరంలో ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు, జిల్లా శిక్షణ నోడల్ అధికారి రామాచారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితవు పలికారు. ఈ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకుఅనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అన్నారు.ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో, నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు,పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా,పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి పూర్తి అవకాశం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపిటీసీ,జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించినా వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి అతడితో పాటు ప్రతిపాదకుడు,మరో వ్యక్తి కలిపి గరిష్టంగా ముగ్గురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలో ప్రవేశం కల్పించాలన్నారు. అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనని ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని,ప్రతి అంశాన్ని అధికారికంగా పూర్తిగా పరిశీలించిన తరువాతే ఉపసంహరణకు అనుమతించాలని ఆదేశించారు. సమయపాలన కచ్చితంగా పాటించాలని,ఎన్నికలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి,పోలింగ్,కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జడ్పిసిఇఓ స్వప్న, అదనపు డి ఆర్ డి ఓ బాలరాజు, జిల్లాలోని ఎంపీడీవోలు, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన రోజు 3 మొక్కలు నాటాలి: మాజీ శాసనసభ్యులు ఎం భూపాల్ రెడ్డి



కల్హేర్. 12. ఫిబ్రవరి ప్రజాజ్యోతి సంగారెడ్డి జిల్లా


కల్హేర్ మండలం ఖానాపూర్ గ్రామంలోని నివాసంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి, మండల కల్హేర్. నారాయణఖేడ్ సిర్గాపూర్. కంగిటి నాయకులతో కలిసి వృక్షార్చన కరపత్రాలను విడుదల చేశారు. ఫిబ్రవరి 17న మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భూపాల్ రెడ్డి చెప్పారు. ప్రతిఒక్కరూ ఫిబ్రవరి జన్మదినంరోజు 3 మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కరపత్ర విడుదల కార్యక్రమంలో రమేష్, సంజీవ్, రాజు, మనోజ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.ద

## కన్నుల పండుగగా స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణం



గద్వాల ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా బుధవారం కళ్యాణమండపంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణాన్ని వేదమంత్రాలతో అర్చకులు నిర్వహించారు.ఈ కళ్యాణానికి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు భక్తులు హాజరై తిలకించారు.అనంతరం వారికి స్వామి వారి శేష వస్త్రం చిత్రపటాన్ని ఆలయ చైర్మన్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో శేషదాసుల వంశస్థులు దీరేంద్ర దాస్, శశాంక,అర్చకులు మధుసూదనాచారి,రవి, పట్వారి అరవిందరావు,చక్రధర్ చంద్రశేఖర రావు,ప్రద్యుమ్న,కిషన్ రావు,సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో అసెంబ్లీ ఇన్చార్జ్ భీం భరత్ ప్రత్యేక భేటీ

మొయినాబాద్ ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి )

ముఖ్యమంత్రి స్వగృహంలో చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీం భరత్ నియోజక వర్గ ముఖ్యనాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు.వీటిలో ముఖ్యంగా నియోజక వర్గం లో మొదటినుండి కాంగ్రెస్ పార్టీ లో పని చేసిన కార్యకర్తలకు నాయకులకు, సరైన న్యాయంతో పాటు తగు గుర్తింపు కల్పించాలని భీం భరత్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినిపించారు, అదే విధంగా పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం తో కూడిన పదవులతో గౌరవించి, వారి శ్రమకు గుర్తింపుకల్పించాలని కోరినట్టు భీమ్ భరత్ తెలిపారు. మరి ముఖ్యంగా ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల లో పార్టీ పట్ల నిబద్ధత తో, చిత్త శు ద్ధి తో కష్టపడి పనిచేస్తున్న వారికి కేటాయించి, వారికి తగు గౌరవాన్ని కల్పించాల్సిన ఆవశ్యకతను గౌరవ ముఖ్యమంత్రి గారికి స్వయంగా వివరించారు. తమ సమస్యలను సానుకూలంగా విని సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి గారికి చేవెళ్ల కాంగ్రెస్ కేడర్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు పత్రికా ముఖంగా తెలిపారు. ఇదే విషయం పై త్వరలో మళ్ళీ కలసి చర్చించి తమ వినతులను సానుకూలంగా పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి గా రు హామీ ఇవ్వడం పై భీం భరత్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన వెం నరేందర్ రెడ్డి గారికి, చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి రంజిత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, చేవెళ్ళ పి ఎ



సి ఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, దామార్ల పల్లీ మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , శంకర్ పల్లీ మండల సీనియర్ నాయకులు బద్దం కృష్ణ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్ , చేవెళ్ళ మండల సీనియర్ నాయకులు మధుసుధాన్ , యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి, శ్రీనివాస్ , సుశాంత్ , నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ,సుభాష్ మరియు తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ధర్మద్రోహులను క్షమించేది లేదు వి.హెచ్.పి





**-వి హెచ్.పి రాష్ట్ర ప్రతినిధి బృందం పరామర్శ**

**-ఎంతటి విపత్కర పరిస్థితిలోనైనా అండగా ఉంటామని భరోసా**

**-దుర్మార్గుల చేతిలో చిత్రహింసలు అనుభవించానని రంగరాజన్ ఆవేదన**

**-వి.హెచ్.పి అండగా నిలబడటం కొండంత బలాన్ని ఇచ్చింది**

**-చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి**

**మొయినాబాద్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ గారిపై దాడికి పాల్పడిన ధర్మ ద్రోహులను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. రాముడునీ అడ్డం పెట్టుకొని ధర్మం పై దాడి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించింది. బుధవారం సాయంత్రం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రతినిధి బృందం వెళ్లి చిలుకూరులో రంగరాజన్ గారిని పరామర్శించింది. దాదాపు అరగంట పాటు మాట్లాడి, జరిగిన ఘటన గురించి అన్ని విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా రంగరాజన్ గారికి విశ్వహిందూ పరిషత్ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించింది. ఎటువంటి విపత్కర పరిస్థితిలోనైనా ధర్మరక్షణకు తాము కట్టుబడి ఉంటామని విశ్వహిందూ పరిషత్ నాయకులు స్పష్టం చేశారు. దాడి ఘటన తమను తీవ్రంగా కలిసి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మం ముసుగులో కొంతమంది హిందుత్వాన్ని అభాసుపాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని.. దీనిని యావత్ హిందూ సమాజం తీవ్రంగా పరిగణించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో రాడికల్ సిష్టానికి, చెట్ట వ్యతిరేక శక్తులకు తావు లేదని పేర్కొన్నారు. ఎంతటి వ్యక్తులైన కూడా చట్టానికి లోబడే పని చేయాలని సూచించారు. ధర్మం పేరు చెప్పి దౌర్జన్యాలకు పాల్పడటం, వ్యాపారాలు చేయడం ధర్మద్రోహం అని అన్నారు ఈ సందర్భంగా రంగరాజన్ మాట్లాడుతూ.. విశ్వహిందూ పరిషత్ తమకు అండగా నిలబడటం కొండంత బలాన్ని ఇచ్చిందని అభిప్రాయపడ్డారు. విశ్వహిందూ పరిషత్ అంటే తమ కుటుంబమని పేర్కొన్నారు. దాడి చేసిన దుండగులను దేవుడే చూసుకుంటాడని పేర్కొన్నారు. దాడి ఘటనలో తనను చిత్ర హింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ తాను సంయమనం పాటించి, ద్రోహులను, అరాచక శక్తులను చట్టానికి పట్టించాలని చెప్పారు. తాను సంయమనం కోల్పోయి ఉంటే, పరిస్థితి మరోలా ఉండేదని వివరించారు. ఏది ఏమైనా విశ్వహిందూ పరిషత్ ధర్మకర్యం మరింత పెరగాలని సూచించారు. ఈ సందర్భంగా రంగరాజన్ గారికి పూలమాలలు వేసి నాయకులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్ , డాక్టర్ సునీత రెడ్డి గారు, రాష్ట్ర నాయకులు చింతల వెంకట్ రెడ్డి , ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, మాతృ శక్తి రాష్ట్ర కన్వీనర్ శ్రీమతి పద్మశ్రీ గారు, దుర్గా వాహిని రాష్ట్ర కన్వీనర్ శ్రీమతి వాణి సక్కుబాయి గారు, డాక్టర్ ప్రేమలత అనంతగిరి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ రంగనాథ్ గారు, నాయకులు నందకిషోర్, మధుసూదన్ రెడ్డి, హరినాథ్ పాల్గొన్నారు.

# పదేళ్ల కేసీఆర్ పాలనలో కుదేలైన గ్రామాలు

**- రేషన్ కార్డులు, ఇండ్ల నిర్మాణాలకు వేలాదిగా దరఖాస్తులు**

**-గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాల పర్యటనలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):**



పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నీ కుదేలయ్యాయనీ,నేడు గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం, రేషన్ కార్డుల కోసం వేలాదిగా దరఖాస్తులు ఇస్తున్నారని వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి పేర్కొన్నారు.పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం నియోజకవర్గ పరిధిలోని గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలంలో ఆయన పర్యటించి, బిటి రహదారుల నిర్మాణాలకు, గ్రామాలలోని ఎస్సీ కాలనీలలో సిసి రహదారుల నిర్మాణాలకు, డ్రైనేజీల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు భూమి పూజలు చేశారు.తాడిపర్తి, చెన్నూర్,బుద్ధారం, పోలికేపహాడ్,కర్ణమయ్యకుంటతండా, తల్పునూర్, రేవల్లి నాగాపూర్, శానాయిపల్లి, బండరావిపాకుల, అనంతపురం, ఏదుల, చీర్కపల్లి గొల్లపలల్లి,చెన్నారం, కేశంపేట, ఏదుట్ల. గోపాల్పేట్, జయన్న తిరుమలాపూర్, మున్ననూరు గ్రామాలలో పర్యటించారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ కాలనీలా బలోపే దానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఈ క్రమంలోనే ప్రభుత్వం మంజూరు చేసిన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులకు తాను ప్రారంభాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం బేస్మెట్ లెవెల్ లో ఉన్న ఫోటోలను ఆన్లైన్లో అప్లోడ్ చేసిన నాలుగు, ఐదు రోజులు లక్ష రూపాయలు నిధులు వారి వారి ఖాతాలలో జమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గ్రామ గ్రామాన మహిళలతో గ్రామస్తులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు.అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ఇందిరమ్మ రాజ్యంలో ఎవరు ఇబ్బంది పడకుండా ఉంటారని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయని ఆయన వారికి భరోసా కల్పించారు.కార్యక్రమంలో ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, జయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్వతాలు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ఆయా మండలాల అధికారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రయాణిస్తున్న వాహనదారులకు ప్రమాదం



**(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 12/2025/**

క్రిష్ణ మండల పరిధిలోని తెలంగాణ సరిహద్దు నుండి 5 కిలో మీటర్ల వెనుక కున్సీ జైన్ మందిర్ దగ్గర జాతీయ రహదారి లో కెనాల్ కల్వర్ట్ దగ్గర రోడ్డు మొత్తం దిగినది అటు వైపు తెలియక ప్రయాణిస్తున్న ప్రయాణికుల బైకులు మరియు కార్లు ప్రమాద వశత్తు కింద పడి చేతులు కాళ్ళు విరిగిన సంఘటనలు ఉన్నాయి. కావున సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని రోడ్డు మారమ్మత్తు చేయించలానీ బీజేపీ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, BRS నాయకులు మాజీ వైస్ ఎంపీపీ గజ్జి ఆంజనేయులు, మ్యాకలి సురేష్ డిమాండ్ చేశారు. లేని యెడల బీజేపీ %దీతీం% పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమం లొ ఆడపడ సురేష్, నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.

# విజయవంతంగా ఉచిత కంటి చికిత్స శిబిరం

**-75 మందికి కంటి పరీక్షలు**

**-38 మందికి ఆపరేషన్లు**

**-జిల్లా ఉప వైద్యాధికారి వెంకట దాస్**



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు అందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం లోని గది నెంబర్ 102లో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిభిరం విజయవంతమైందని,ఈ శిబిరంలో 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా,అందులో 35 మందిని గుర్తించి క్యాటరాక్ట్ కంటి ఆపరేక్ష కోసం అంబులెన్సు ద్వార మహబూబ్ నగర్ లోని ఎనుగొండ లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి కి పంపినట్లు జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ వెంకట దాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారి సుకుమార్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ,ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ,ఉమేష్,ప్రకాష్ లు పాల్గొన్నారు.

# వనపర్తికి ఐటీ టవర్ మంజూరు

-టవర్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

-రూ. 22కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ



వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి12(ప్రజా జ్యోతి):

వనపర్తి జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ఐటీ టవర్ ను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వనపర్తిలో విద్యాభ్యాసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాపై ప్రత్యేక అభిమానంతో ఐఫిట్ టవర్ ను మంజూరు చేయడంతో పాటు.. 22 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ జీవో విడుదల చేయడం జరిగిందని వనపర్తి ఎమ్మెల్యే.మేఘా రెడ్డి తెలిపారు. గ్రామీణ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ఐటీ టవర్ ను జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న నాగవరంలో రెండు ఎకరాల స్థలంలో నిర్మించనున్నట్లు వెల్లడించారు. 250 మంది ఐటి ప్రొఫెషనల్స్ పనిచేసుకునే విధంగా ఐటీ టవర్ నిర్మాణం జరుగుతుందని,దీని నిర్మాణాన్ని సంవత్సర కాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. ఐటీ టవర్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎంపీ. మల్లు రవిలకు ఎమ్మెల్యే. మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం తిమ్మాజీపేట్ మండల కేంద్రంలోనీ పలు గ్రామాలలో బీటీ రోడ్లను శంకుస్థాపన చేశారు. మండలంలోని పలు గ్రామాలలో గుమ్మకొండ, గోరిట, అప్పాజిపల్లి, బూడియ తండా కు 76.50 లక్షలతో మంజూరైన రోడ్డుకు శంకుస్థాపన మరియు భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే %ణతీ%. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నియోజికవర్గం లో ప్రతి గ్రామానికి తండాకు రోడ్లు మార్గం వేసే బాధ్యత తానుతీసుకున్నానన్నారు,రోడ్లు మార్గం సరిగా ఉనప్పుడే ఆ ప్రాంతాలు అని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రమణీయం సీతారాముల కళ్యాణం







-స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనుష ప్రాజెక్ట్ లిమిటెడ్ దంపతులు

-ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ

-ఘనంగా మాచారం గ్రామంలో దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలో సీత రామాంజనేయ దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం రమణీయం కమనీయంగా సాగింది. బుధవారం మాచారం గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అనుష ప్రాజెక్ట్ లిమిటెడ్ జలంధర్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, గ్రామ ప్రజల సమక్షంలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఘనంగా నిర్వహించారు, ఈ కళ్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై, ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం అండపల్లి జలంధర్ రెడ్డి సోదరులు రామకృష్ణారెడ్డి, జలంధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి వంశీకృష్ణకు ఆలయం వద్ద వంశీకృష్ణకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం మాచారం గ్రామ శ్రీమంతుడు జలంధర్ రెడ్డి మాట్లాడుతూ మాచారం గ్రామంలో కొలువుదీరిన శ్రీ శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా మూడు రోజులపాటు ఆలయ ప్రాంగణం వద్ద ఘనంగా వేడుకలు జరుపుకున్నామని ఆయన వ్యాఖ్యానించారు. మాచారం గ్రామానికి మరింత అభివృద్ధి చేయడానికి సంసిద్ధంగా ఉన్నట్లు అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి దంపతులు పేర్కొన్నారు. అంతకు ముందు ఆలయ ప్రాంగణం వద్ద కళ్యాణోత్సవం సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆలయ నిర్వాహకులు వివరించారు .ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పెద్దిరాజు, గ్రామస్తులు మల్లయ్య, రాజలింగం, జగన్ రేనయ్య, సైదులు మాచారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించాలి

-మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

అడ్డాకుల, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)



స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలలో విజయం సాధించాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. బుధవారం అడ్డాకుల మండల పరిధిలోని పెద్ద మునగాల చెరువు గ్రామంలోని మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి నాయకుల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పని చేయాలని, పార్టీ అభ్యర్థి ఎవరైనా సరే అభ్యర్థి విజయానికి కృషి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నదని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, ప్రతి కార్యకర్త ఇప్పటినుండే ప్రతి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అడ్డాకుల మండలంలోని జెడ్పిటిసి స్థానంతో పాటు 9 ఎంపిటిసి 17 గ్రామ పంచాయతీలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గులాబీ జెండా ఎగురవేయాలని వివరించారు. త్వరలోనే జమిలి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, సింగల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మహమూద్, శ్రీరాములు, జాజాల రాజేశ్వర్ రెడ్డి, విజయ కుమార్ రెడ్డి, ఖాజా గోరి, మహేష్ యాదవ్, బాలరాజు, శ్రీనివాస్ యాదవ్, జహంగీర్ గోరి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే పేదల సంక్షేమ పథకాలు





-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి ) :

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సంక్షేమం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి 240 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన ఏడాదిలోనే నాలుగు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు.రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి బస్సుల సంఖ్యను పెంచడం జరిగిందని అన్నారు.అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. డబుల్‌బెడ్రూం ఇళ్లు, మూడెకరాల భూపంపిణీ, రుణమాఫీ, యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా తుంగలో తొక్కారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు



మండల పరిధిలోని మాచర్ల గ్రామానికి ఐదు కోట్ల నిధులతో మంజూరైన బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లుగోరేటి శ్రీనివాసులు,హన్మ నాయక్, ఏజాస్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్లు సుదర్శన్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మార్వో ఇబ్రహీం, మున్సిపల్ కమిషనర్, షేక్ మహమ్మద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ యాదవ్,పుస్తకాల రాహుల్,బీసీ సంఘం నాయకులు గోపాల్,మైనార్టీ నాయకురాలు రేష్మ బేగం, రెహన బేగం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అపార్ ఐడీల నమోదు వేగవంతం చేయాలి,నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):ం

అపార్ (ఏ పి ఏ ఏ ఆర్) ఐడీల నమోదు, పీ.యం.శ్రీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ,నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రధాన ఉపాధ్యాయులపై చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ హెచ్చరించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి,మండల విద్యాధికారులు,హెడ్మాస్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పి ఎం శ్రీ పనులను సంబంధించిన నిధులను నిబంధనల మేరకు ఖర్చు పెట్టాలని ఆదే విధంగా అపార్ నమోదులో రాష్ట్రములోనే వెనుకబడిన జోగులాంబ గద్వాల జిల్లాగా ఉందని,కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డు తరహాలో ఆపార్(ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) తీసుకువచ్చిందని,ఇది విద్యార్థులకు ఆధార్,పాన్ కార్డులాగా ముఖ్యమైన పత్రంగా ఉపయోగపడనుందని,ప్రతి విద్యార్థికి పాఠశాలలు, కళాశాలలు ఈ కార్డును జారీ చేయాల్సి ఉందన్నారు.ఇందుకు గాను పాఠశాలల్లోని విద్యార్థులను మూడు విభాగాలుగా చేసుకోవాలని సూచించారు.మొదటి విభాగంలో విద్యార్థి యొక్క పూర్తి వివరాలు సక్రమంగా ఉంటే అపార్ జనరేషన్ కు ఏ ఇబ్బంది లేని పిల్లల లిస్ట్ తయారు చేసుకొని పేరెంట్ ఆమోదం ఫారంలో వారికి అపార్ జనరేట్ చేయాలన్నారు.రెండవ విభాగంలో విద్యార్థుల ఆధార్ కార్డులోని వివరాల ప్రకారం పాఠశాలలో గల అడ్మిషన్ రికార్డు,ఆన్ లైన్ లో యుడైస్ వెబ్- సైట్ లో విద్యార్థి యొక్క పేరెంట్ డిక్లరేషన్ ప్రకారం మార్పులు చేసి అపార్ జనరేట్ చేయాలన్నారు.ఇందుకు గాను అడ్మిషన్ రికార్డులో కరెక్షన్ లను సి అండ్ డీఎస్ఈ జారీ చేసిన ఉత్తర్వుల ఆధారంగా యుడైస్ లో ఎస్03 ఫారంతో ఎం ఆర్ సి నందు మండల విద్యాధికారుల ద్వారా అప్డేట్ చేయించాలి.ఆ తరువాత విద్యార్థికి అపార్ జనరేట్ చేయాలి.ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు, పేరెంట్ డిక్లరేషన్ ఫారం,కాన్సెంట్ ఫారం లను అన్ని హెచ్ఎం గ్రూప్స్ లో షేర్ చేయడం జరిగినదన్నారు.మూడవ విభాగంలోని విద్యార్థుల అడ్మిషన్ రికార్డు,యుడైస్ వివరాలతో ఆధార్ మ్యాచ్ కానీ పిల్లలు,ఆధార్ ప్రకారం రికార్డుల ప్రకారం ఆధార్ కార్డు లను సవరించిన తరువాత అపార్ జనరేట్ చేయాలన్నారు.అందరు ప్రధానోపాధ్యాయులు ఇట్టి విషయంలో తక్షణ చర్యలు చేపట్టి జిల్లాలోని అందరు విద్యార్థులకు అపార్ జనరేట్ చేయాలనీ,లక్ష్యం మేరకు నమోదు చేయని ప్రధాన ఉపాధ్యాయులకు మెమో జారీచేయాలని జిల్లా విద్యాధికారికి కలెక్టర్ ఆదేశించారు.



# అటవీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల విజ్ఞాన యాత్ర



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ అటవీ శాఖ వనదర్శిని కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు విజ్ఞాన యాత్ర నిర్వహించినట్లు అటవీ రేంజ్ అధికారి దేవరాజు బుధవారం ప్రకటనలో తెలిపారు.బుధవారం ఉదయం 60 మంది విద్యార్థులను అటవీ శాఖ ప్రత్యేక బస్సులో మున్ననూరు విహారయాత్ర కేంద్రానికి తీసుకెళ్లడం జరిగిందని,ఈ సందర్భంగా విద్యార్థుకు అటవీ మ్యూజియం సందర్శన నిర్వహించి అటవీజం సంపదను, వన్య ప్రాణుల పరిరక్షణ, వృక్ష సంపదను కాపాడుకోవడం, పెంపొందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.అనంతరం అటవీ విజ్ఞాన కేంద్రంలో గైడ్ శ్వేతా ఆధ్వర్యంలో డిజిటల్ మోడ్లో విద్యార్థులకు ప్రత్యేక ప్రదర్శన,అటవీ సఫారీ వాహనం ద్వారా విద్యార్థులు ఫరహాబాద్ వ్యూ పాయింట్ అక్టోపస్ వ్యూ పాయింట్లు సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అటవీ విభాగం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ,వణ్య ప్రాణుల సంరక్షణ పై అవగాహన కల్పించినట్లు రేంజ్ అధికారి దేవరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అంజయ్య,వైస్ ప్రిన్సిపల్ వనిత,ఉమెన్ ఎంపవర్మెంట్ అధికారి ఉమాదేవి,అధ్యాపకులు దశరథం,ముజఫర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ పూజలు



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి


నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ పక్కనగల గురుస్వామి బొజ్జన్న నివాసంలోంగురు స్వామి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం శివ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివలింగానికి అభిషేకాలు,పూజల తో పాటు భజనలు,శివ పాటలతో పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రామన్ గౌడ్, కొండకింది మాధవరెడ్డి,మూర్తి,శివ స్వామీ,సురేష్ స్వామి,రామ్ కోటి,రాముడు,శివ,శ్రీకాంత్,చంటి, మల్లేష్,తదితర స్వాములు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై కంపచెట్లకు తగిలి బోల్తా పాట ద్విచక్ర వాహనం ఒకరికి తీవ్ర గాయాలు

-రోడ్డు నిర్వాహణ అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం

జడ్చర్ల : ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)





167 వ జాతీయ రహదారి రోడ్డు నిర్వాహణ అధికారుల నిర్లక్ష్యంతో ద్విచక్ర వాహనం బోల్తా పడి ఒక వ్యక్తి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం రాత్రి జడ్చర్ల మండలం కురుగడ్డ పల్లి వద్ద చోటుచేసుకుంది. మహబూబ్నగర్ నుండి దేవరకొండ వరకు వెళ్లే 167 వ జాతీయ రహదారి కి ఇరువైపులా కంపచెట్లు వేపుగా పెరిగి రోడ్డుపైకి వచ్చాయి.దీంతో ములమలుపు వద్ద అవతల నుండి వచ్చే వాహనాలు రోడ్డుపై ఉండే పశువులు ఏవి కనపడకపోవడంతో వెళ్లే వారికి ప్రయాణం యమపాశంగా మారింది. బుధవారం మిడ్జిల్ మండలం పరిధిలోని చేదుగాట్ తండాకు చెందిన శంకర్ నాయక్ తమ పనుల నిమిత్తం జడ్చర్లకు వెళ్లి తిరుగు ప్రయాణంలో అవుతుండగా రాత్రి జడ్చర్ల మండల పరిధిలోని కుర్వగడ్డ పల్లి వద్ద జాతీయ రహదారిపై కి వచ్చిన ముళ్ళకంప చెట్లు శంకర్ నాయక్ షెట్టు తగలడంతో బైక్ అదుపుతప్పి కింద పడ్డాడు దీంతో శంకర్ నాయక్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. జాతీయ రహదారిపై ముళ్ళకంప చెట్లను తొలగించాలని అనేకమార్లు ప్రయాణికులు మొరపెట్టుకున్న వార్తలు ప్రచురించిన ఆర్ అండ్ బి అధికారుల్లో రోడ్డు నిర్వాహణ గుత్తేదారులు మాత్రం ఎలాంటి చలనం లేకుండా పోయింది నిత్యం ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటుండడంతో 12 జాతీయ రహదారిపై వెళ్లాలంటే యమగండం గా మారింది ఇప్పటికైనా ఆర్ఎంపీ అధికారులు స్పందించి జాతీయ రహదారిపైకి వచ్చిన ముళ్ల కంపలను తొలగిస్తారో లేదో వేచి చూడాలి.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

-సూపరింటెండెంట్ రఘుకు వినతి పత్రం



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి

పెండింగ్ వేతనాలు చెల్లించాలని నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రి కార్మికులు బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.తమకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రఘుకు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పోదిలే రామయ్య,కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో గ్రామీణ రోడ్లకు మహార్దశ







-గుంతల రోడ్లకు గుడ్ బై

-ఇక పల్లె పల్లెకు తారు రోడ్డు

-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి

ప్రజా పాలనలో గ్రామీణ రహదారులకు మహార్దశ పట్టనుందని,వచ్చే నాలుగు సంవత్సరాలలో ప్రతి ఊరికి తారు రోడ్డు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం తిమ్మాజీపేట, బిజినపల్లి మండలాలలోని వివిధ గ్రామాలలో, తాండాలలో దాదాపు రూ.3 కోట్లతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్ల పనులకు శంకుస్థాపన, భూమి పూజలు చేశారు.అందులో భాగంగానే బిజినపల్లి మండలం మంగనూరు గ్రామం నుంచి ఉడుగులకుంట తండా వరకు 3.74 కోట్ల రూపాయలతో నూతనంగా మంజూరు అయిన బీటి రోడ్డుకు ఓడుకులకుంట తాండ గ్రామంలో, తిమ్మాజీపేట మండలం గుమ్మకొండ గ్రామ పరిధిలో బూడియ తాండ కు 76.50 లక్షల రూపాయలతో మంజూరైన నూతన బీటీ రోడ్డును, లక్ష్మీ నాయక్ తండా నుంచి తువ్వబండ తండా మరియు గోరిట తండా వరకు 76.50 లక్షలతో మంజూరైన బీటీ రోడ్డుకు,పుల్లగిరి రోడ్డు నుండి బోరుగడ్డ తండా వరకు రూ. 43.50 లక్షలతో మంజూరైన బీటీ రోడ్డుకు,తిమ్మాజీపేట మండలం చెన్నారంగుల తండా కు 42.50 లక్షలతో మంజూరైన బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు,భూమి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ప్రతి తండాకు బిటి రోడ్డు వేసే బాధ్యత తాను తీసుకున్నానని,గ్రామీణ రహదారులు సరిగా ఉన్నప్పుడే ఆ ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని అన్నారు.రహదారుల నిర్మాణానికి ఆటంకాలేమీ ఎదురు కాకుండా త్వరత గతిన పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లు,అధికారులు కృషి చేయాలని అన్నారు.గత బి ఆర్ ఎస్ పాలన లో రాష్ట్రంలో పంచాయతీరాజ్ రహదారుల నిర్వహణ,పునరుద్ధరణ అంతంత మాత్రంగానే ఉందని నిధులు తక్కువగా కేటాయించడం, సకాలంలో బిల్లులు మంజూరు చేయకపోవడం తదితర కారణాలతో చాలా గ్రామాలలో పనులు పెండింగ్ లో ఉన్నాయని,మరోవైపు గత ఏడాది జులై / సెప్టెంబర్ మధ్య కురిసిన భారీ వర్షాలకు జిల్లాల్లో చాలా చోట్ల గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు.శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమాలలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపై స్పష్టత ఏది

అలంపూర్, ఫిబ్రవరి,12(ప్రజా జ్యోతి) :

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబంధించి ఆరుగ్యారెంటీల నినాదంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రభుత్వం తడబడుతోందనే విమర్శలను ప్రతిపక్షాలు గుప్పిస్తున్నాయి. ఆరు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలంలో, మున్సిపాలిటీలో ఒక్క ఇల్లు మంజూరు కాలేదని ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రారంభంలో ప్రజా పాలన పేరుతో సంక్షేమ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారుల నుండి అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. రెండోసారి గ్రామ సభల పేరుతో మరికొన్ని దరఖాస్తులు తీసుకున్నారు. దీంతో ఇందిరమ్మ ఇల్లు ఇస్తారని లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఉన్నతాధికారులకు పంపడం జరిగిందని అధికారులు చెబుతున్నారు. ఒక్క గ్రామానికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు అధికారికంగా ఎవరు ప్రకటించలేకపోతున్నారు. అలంపూర్ మండలంలో 14 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం గ్రామ సభల్లో కొత్తగా 828 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ విషయం ఎంపీడీవో పద్మావతిని అడుగగా గొంది మల్ల గ్రామంలో అర్హులైన ఐదుగురికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు ప్రొచర్లు ఇచ్చామని తెలిపారు. ప్రొచర్లు ఇచ్చిన వారికైనా ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేసినట్లేనా అంటే సరైన సమాధానం లేదు. అలంపూర్ పట్టణంలో మొత్తం 10 వార్డులు ఉన్నాయి. సంక్షేమ పథకాల కోసం పట్టణ ప్రజలు ప్రజా పాలనలో, గ్రామ సభల్లో దరఖాస్తులు ఇచ్చారు. వార్డుల వారిగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో తెలపమని అడిగినా మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు తెలపలేదు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన వారి నుండి ఎన్ని దరఖాస్తులు వచ్చాయో కూడా చెప్పడం లేదు. పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని కొత్తగా వచ్చిన కమిషనర్ చంద్రశేఖర రావు సెలవిచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం అధికార యంత్రాంగం ఉన్నప్పటికీ ఇందిరమ్మ కమిటీలు వేశారు. ఇప్పటివరకు ఆ కమిటీలు ఏం చేశాయి, వాటి విధివిధానాలు ఏమిటో స్పష్టత లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల ఆశలను నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# పరిహారం పెంచి ఇవ్వాలని ఉదండపూర్ నిర్వాసితుల ఆందోళన

**-ప్రాజెక్టు నిర్మాణ కంపెనీలకు బడ్జెట్ పెంచుతారు భూములు కోల్పోయిన తమను విస్మరిస్తారా..?**

**-ప్రాజెక్ట్ నిర్మాణ పనులను అడ్డుకున్న నిర్వాసితులు**



**జడ్చర్ల : ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)**

జడ్చర్ల మండలం లోని నిర్వహిస్తున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన ఉదండపూర్ నిర్వాసితుల నష్ట పరిహారం పెంచి వెంటనే పరిహారం చెల్లించాలని కోరుతూ బుధవారం ముంపు గ్రామాల ప్రజలు ప్రాజెక్టు వద్ద ఆందోళన చేపట్టి ప్రాజెక్ట్ నిర్మాణ పనులను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న జడ్చర్ల పట్టణ సి ఐ కమలాకర్ అక్కడికి చేరుకొని వారితో ఆందోళన విరమించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులు మాట్లాడుతూ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టిన వివిధ కంపెనీలు ప్రభుత్వంతో రిన్వాల్ చేసుకుంటూ తమ బడ్జెట్ అంచనాలను పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. కానీ పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకంలో బాగంగా తమ గ్రామంలో నిర్మిస్తున్న ఉదండపూర్ రిజర్వ్ కోసం తమ భూములతో పాటు గ్రామాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాంటి తమకు అప్పటి లెక్కల ప్రకారం నష్ట పరిహారం ప్రభుత్వం ఇస్తుందని కానీ ఇప్పటి పెరిగిన ధరలకు అవి ఏమాత్రం సరిపోవని వాపోయారు. ఇది ఇలా ఉంటే అప్పుడు ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన వారికి కొత్తగా పెళ్లి అయిన వారికి ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తామని హామీ ఇచ్చారని ఇప్పుడు పెళ్ళిళ్ళు చేసుకున్న వారి సంఖ్య పెరిగిందని వారికి ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్ల జగలకు నష్ట పరిహారం పెంచిన తరువాతే ఇక్కడ రిజ్వాయర్ పనులు జరగాలని కోరారు. సి ఐ కమలాకర్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం గురువారం జిల్లా కలెక్టర్ తో గ్రామ పెద్దలను కల్పించి మాట్లాడిస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. తమ సమస్య పరిష్కారం కాకపోతే తిరిగి ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బహుజన అభ్యర్థి మల్కా కొమురయ్యను గెలిపించాలి

**-బి సి టి ఏ రాష్ట్ర అధ్యక్షడు కృష్ణుడు**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

బీసీ బహుజన అభ్యర్థి మల్క కొమురయ్యను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె, కృష్ణుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ మల్క కొమురయ్య గెలిస్తే ఉపాధ్యాయులకు సీపీ ఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరిచేలా కృషి చేస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. చట్ట సభల్లో బీసీ లకు అవకాశం అరుదుగా వస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఈ అవకాశం వచ్చిందని అన్నారు. ఉపాధ్యాయులు అందరు తమ మొదటి ప్రధాన్యత ఓటును మల్క కొమురయ్యకు వేసి గెలిపించాలన్నారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ మల్క కొమురయ్యకు పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. ఈ సమావేశాల్లో టీఆర్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు నగేష్ యాదవ్, ప్రవేటు టీచర్స్ అసోషియేషన్ రాస్తా అధ్యక్షులు బడే సాబ్, బిసిటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఎస్టి హాస్టల్లో బాత్రూంల కూల్చివేత..ఆక్రమణకు యత్నం









**-స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు**

**జడ్చర్ల : ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)**

గత రెండు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ఎస్టీ హాస్టల్ భవనంలోని 12 బాత్రూంలను కూల్చివేసి ఆక్రమణకు యత్నిచ్చిన ఘటన జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు జౌకి నగర్ కాలనీ చోటుచేసుకుంది. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో జౌకి నగర్ కాలనీలో అనేక సంవత్సరాలుగా ఎస్టి హాస్టల్ నిర్వహణ జరుగుతుండేది. గత రెండు సంవత్సరాలుగా అనేక కారణాలు వల్ల హాస్టల్ నిర్వాహణ జరగకపోవడంతో హాస్టల్ భవనం నిరుపయోగంగా ఉంది ఈ మధ్య కాలంలోనే స్థానిక ఎమ్మెల్యే ఆ భవనంలో సెట్విన్ స్కిల్ డెవలప్మెంట్ పరిశ్రమ నిర్వహణకు ప్రయత్నాలు మొదలుపెట్టారు ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం రాత్రివేళలో గుర్తుతెలియని వ్యక్తులు జెసిబిల సహాయంతో హాస్టల్ కాంపౌండ్ లో ఉన్న 12 బాత్రూంలను కూల్చివేసి నేలమట్టం చేసి పట్టిచలాన్ని ఆక్రమణకు యత్నం చేశారు ఈ విషయం సైనికుల ద్వారా తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ లతా ఆలూరి శశికిరణ్ బుక్క మహేష్ హాస్టల్ వద్ద చేరుకొని మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పకతకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకొని హాస్టల్లోని ప్రభుత్వ కట్టడాలను బాత్రూమ్లను కుల్చివేత ఘటన పై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా ఆక్రమణకు ఎంతటి వారైనా అలాంటి నిర్ణయాన్ని మానుకోవాలని సూచించారు ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ప్రభుత్వ కట్టడాలను కూల్చివేసిన వారిని గతపరంగా శిక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, ఇంతియాజ్ ,నాతనెయిల్, వజీర్ ఎంఐఎం నాయకుడు జాహేద్ తో పాటు కాలనీవాసులు ఉన్నారు.

# గొడవలకు వెళ్లొద్దు



**తొగుట ఫిబ్రవరి12( ప్రజా జ్యోతి):**

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని ఎస్ఐ రవికాంతారావు సూచించారు. బుధవారం మండలంలోని వెంకట్రావ్ పేటలో పర్యటించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు.గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కమ్మర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



చిన్నకోడూర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి): మండల పరిధి కమ్మర్లపల్లి ప్రాథమిక పాఠశాలలోని స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఎంఈఓ గా శ్రీ క్షశ్రీ, ఎంఈఓ దివ్య, ప్రధాన ఉపాధ్యాయులుగా సాన్విశ్రీ, ఉపాధ్యాయులు శ్రీజ, దివ్య ,భార్గవి, రామ్ చరణ్, అర్జున్ ,యశ్వంత్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా డీఈవో శ్రీక్షశ్రీ మాట్లాడుతూ ఉపాధ్యాయులైన విద్యార్థులను అందరం టీచర్ అయిన తమతమ అనుభవాలను చెప్పడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ చారి, ఉపాధ్యాయులు రామకృష్ణ ,రేణుక ,దీప్తి, రేణుక మమత, విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

## తిగుల్ లో పశుగణన ప్రారంభం



జగదేవపూర్: ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో బుధవారం పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదేవపూర్ పశు వైద్యాధికారి శ్వేత మాట్లాడుతూ రాష్ట్ర పశువైద్యశాఖ అదేశాల మేరకు గ్రామాల్లో పశుగణన చెపడుతున్నట్లు తెలిపారు. జగదేవపూర్ మండలంలో అన్ని గ్రామాల్లో పూర్తి చేశామని, తిగుల్ గ్రామం మిగిలిందని చెప్పారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పశువుల సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. తెల్ల పశువులు, నల్ల పశువులు, దూడలు, ఎద్దులు ఇలా వేర్వేరుగా సర్వే చేసి నమోదు చేయడం జరుగుతుందన్నారు. పాడి రైతులు సర్వేకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భానుప్రకాష్ రావు, పశు వైద్య సిబ్బంది శ్రీనివాస్, గోపాలమిత్రులు యాదగిరి, గౌరయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

మర్కుక్,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి )



దామరకుంట గ్రామానికి చెందిన కటిక నర్సింలు (45) కొన్ని రోజులుగా పక్షవాతం వ్యాధితో బాధపడుతున్నాడు. బుధవారం ఈ విషయం తెలుసుకున్న మండల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ ఎంపీపీ పాండు గౌడ్, మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,తాజా మాజీ ఎంపిటిసి కృష్ణ యాదవ్ లు నర్సింలు ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య,సీనియర్ నాయకులు పత్తిబాబు,మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేష్,రాజు,రమేష్,సాయి తదితరులు ఉన్నారు.

# రామాలయంలో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు





నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీతారామ సీతారామస్వామి దేవాలయంలో మాఘమాసం పౌర్ణమి సందర్భంగా బుధవారం సత్యనారాయణ స్వామి వ్రతాలను 10 మంది దంపతులతో సామూహికంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందడై వరదరాజన్ అయ్యంగార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భగవంతుని అనుగ్రహం సూక్ష్మమార్గంలో పొందుటకు,దోష నివారణ జరుగుటకు తమకు తోచిన విధంగా తమ శక్యానుసారం పూజలు, వ్రతాలు నిర్వహించడంతో భగవంతుని ప్రసన్నం చేసుకొని వారి ఆపదలు తొలగి కోరికలు నెరవేర్చే విధంగా స్వామి అనుగ్రహిస్తాడని అన్నారు. రామాలయ అన్న ప్రసాద కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక భోజనాలలో 320 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ సభ్యురాలు కందడై జయలక్ష్మి,కందాడై శ్రీనివాసచార్యులు,కరుణశ్రీ,అర్థం రవీందర్,టి. మల్లేష్,రమాదేవి,రత్నమాల,శారదా తదితరులు పాల్గొన్నారు.


# చదువు చెప్పిన పాఠశాలకు సహాయం

జగదేవపూర్: ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి) చదువు చెప్పిన పాఠశాలకు కనీస సదుపాయాల కోసం ఇద్దరు ఉపాధ్యాయులు పదివేల ఆర్థిక సాయం అందించి శభాష్ అనిపించుకున్నారు. జగదేకపూర్ మండలం అనంతసాగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు రవికుమార్, మౌనిక 11 ఏళ్లు విద్యార్థులకు విద్య బోధన చేశారు. ఇటీవల బదిలీలో భాగంగా వేరే పాఠశాలకు వెళ్లారు. బుధవారం బదిలీపై వెళ్లిన ఇద్దరు ఉపాధ్యాయులకు గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై ఉపాధ్యాయులు పాఠశాలలో కనీస వసతుల కోసం పదివేల ఆర్థిక సాయం అందించి అందరి నోట శభాష్ అనిపించుకున్నారు. ఉపాధ్యాయులు అంటే ఇట్లా ఉండాలని గ్రామస్తులు మెచ్చుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

-కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



రాయపోల్/ దౌల్తాబాద్, ఫిబ్రవరి 12: బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడం బాధాకరమని, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం రాయపోల్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య మృతిచెందగా కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలపురం కనకయ్య యాదవ్, దౌల్తాబాద్, రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు పడాల రాములు, సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, నాయకులు స్వామి, సత్తు గారి కిష్టారెడ్డి, మల్లేశం, కిషోర్, దుర్గాప్రసాద్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సైన్సు ఉపాధ్యాయునికి సన్మానం



మర్కుక్,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి ) ఈనెల ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రస్థాయిలో ఎస్సీఈఆర్టీ నిర్వహించే రాష్ట్రస్థాయి సైన్స్ మేళాకు జిల్లా నుంచి ఎంపికైన దామరకుంట భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు వై. చిన్న బ్రహ్మయ్య ను బుధవారం పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర శర్మ మర్క్యాక్ పి ఆర్ టి యు అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు ఘనంగా సాల్వతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా మంచి స్థానాన్ని పొందాలని ఆకాంక్షిస్తూ, వారు సైన్స్ కు చేస్తున్న సేవలను కొనియాడారు. గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివేది పేద విద్యార్థులే కాబట్టి వారికి సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత, యాదిరెడ్డి, వై వి ఆర్ రెడ్డి, కేశవరెడ్డి, రాజిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# భద్రాచల శ్రీరామనవమికి గోటి తలంబ్రాల్లో రామకోటి సంస్థకు చోటు

-భద్రాచల దేవస్థానం రామకోటి రామరాజు సేవను గుర్తించింది

-ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

రాయపోల్ ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి

శ్రీరామనవమి నాడు భద్రాచల సీతారాముల కళ్యాణంలో గోటితో ఒలిచిన వడ్లు (గోటి తలంబ్రాలు) మాత్రమే వాడుతారు. ఇందులో పాల్గొనే అవకాశం భద్రాచల దేవస్థానం వారు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థకు 250కిలోల గోటి తలంబ్రాలు ప్రకటించడం అభినందనీయమని బుధవారం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు గారు గత 26 సంవత్సరాల కృషి, పట్టుదలను గ్రహించిన భద్రాచల దేవస్థానం ముచ్చటగా మూడోసారి గోటి తలంబ్రాల్లో పాల్గొనే అవకాషాన్ని అందించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. భద్రాచల దేవస్థానం పలుమార్లు మరో భక్త రామదాసుగా సన్మానించిన కీర్తించడం ఆయన భక్తికి నిదర్శనం అన్నారు.



# ఈనెల 17న ఎర్రవల్లిలో సుదర్శన యాగం ఆయుష్ హోమం

మర్కుక్,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి )

ఈనెల 17న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా కేసీఆర్ దత్తత గ్రామం ఎర్రవల్లిలో పుట్టినరోజు వేడుకలు సుదర్శన యాగం ఆయుష్య హోమం నిర్వహించడానికి బుధవారం గ్రామ వి డి సి కమిటీ తో పాటు గ్రామస్తులతో కలిసి సన్నాక సమావేశం నిర్వహించమన్నారు. ఈ సందర్భంగా ప్యాక్స్ వైస్ చైర్మన్ బాల్ రాజు మాట్లాడుతూ కెసిఆర్ ఎర్రవల్లి గ్రామానికి చేసిన అభివృద్ధితో పాటు అందరి హృదయాల్లో ప్రేమను పొందిన నాయకుడిగా తమ గ్రామంలో స్థిర స్థాయిగా నిలిచిపోతాడని అన్నారు. ఈనెల 17న ఎర్రవల్లి గ్రామ పోచమ్మ ఆలయం వద్ద సుదర్శన యాగం, ఆయుష్య హోమం నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం మాజీ ఎంపిటిసి తుమ్మ ధనలక్ష్మి కృష్ణ. మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలో ఉన్న లేకపోయినా ఆయనకు కృతజ్ఞతగా ప్రతి ఏటా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది అన్నారు. పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం. అలాగే సంస్కృతి కార్యక్రమం తో పాటు, అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామస్తులందరి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ కనకయ్య, నాయకులు వెంకటరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు గీసు మల్లేశం, పరశురాములు, శ్రీశైలం యాదవ్,నవీన్, యాదగిరి, శేఖర్ యువకులు చెన్ రాజ్, చన్రాజ్ వెంకటే గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# అతివేగంగా వెనక నుండి వచ్చి ఢీకొట్టిన కారు

-సంఘటనా స్థలంలోనే మృతి చెందిన ఐలయ్య.

రాయపోల్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి

గుర్తుతెలియని వాహనం ఢీకొని సంఘటన స్థలంలోనే వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ బస్టాండ్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు, రాయపోల్ పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలం వీరానగర్ గ్రామానికి చెందిన జాలిగామ ఐలయ్య(35) వ్యవసాయం, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. అంకిరెడ్డిపల్లి గ్రామంలోని హార్డ్వేర్ షాప్ లో సిమెంట్ లారీ లోడ్ ఖాళీ చేయడానికి దినసరి కూలీగా వెళ్లాడు. సిమెంట్ ఖాళీ చేసిన అనంతరం షాపు వద్ద నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా అజాగ్రత్తగా అతివేగంగా తప్పుడు మార్గంలో నలుపు రంగు కారు వెనకాల నుంచి వచ్చి ఐలయ్యను బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఐలయ్య ఎక్కడికి అక్కడే మృతి చెందాడు. కాగా కారులో ఉన్న వ్యక్తి సంఘటన స్థలంలో కారు ఆపకుండా తప్పించుకొని కారుతో సహ పారిపోవడంతో ఏ వాహనం ఢీ కొట్టిందో తెలియడం లేదు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు మృతదేహాన్ని సంఘటన స్థలం నుంచి తరలించేది లేదని గజ్వేల్ - చేగుంట రోడ్డుపై బైఠాయించారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే సంఘటన స్థలానికి చేరుకున్న రాయపోల్ ఎస్సై రఘుపతి సిబ్బందితో ప్రమాదానికి కారణమైన వాహనాన్ని వెతికే పనిలో నిమగ్నమయ్యారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ధర్నా విరమించేది లేదని గ్రామస్తులు ఆందోళన ఉధృతం చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న తొగుట సిఐ షేక్ లతీఫ్ ప్రమాదానికి కారణమైన కారు యజమాని వివరాల కోసం విచారణ చేపట్టగా వర్గల్ మండలం నెంటూర్ గ్రామానికి చెందిన గౌరయ్యగారి ప్రకాష్ గౌడ్ గా గుర్తించారు. వెంటనే అతనిపై కేసు నమోదు చేస్తామని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతుడు ఐలయ్యకు భార్య ఎల్లవ్వ, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. హమాలీ పనికి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై ఐలయ్య మృతి చెందడంతో గ్రామస్తులు కన్నీరు మున్నీరవుతున్నారు.



# సాంకేతికతను వినియోగించుకుని బోధన చేయాలి




జగదేవపూర్, ఫిబ్రవరి12 (ప్రజాజ్యోతి)

సాంకేతికతను వినియోగించుకొని విద్యార్థులకు వినూత్నంగా బోధన చేయాలని జగదేవపూర్ మండల విద్యాధికారి ఎం మాధవరెడ్డి సూచించారు. బుధవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జగదేవపూర్ లో జరిగిన గజ్వేల్ జగదేవ్పూర్ మండలాల ఆంగ్ల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి పాఠశాలలకు పంపిణీ చేసిన స ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ను ఉపయోగించి బహుళ విధాలుగా బోధన చేయవచ్చని సాంకేతికతను విద్యార్థులకు పరిచయం చేసి వారి లో వినూత్న ఆలోచనలు పెంపొందింపజేయాలని కోరారు. ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ వల్ల విద్యార్థుల్లో ఆసక్తి జిజ్ఞాస తో నేర్చుకోవడం పట్ల శ్రద్ధ పె రుగుతుందని ఆయన అన్నారు. సమావేశంలో జిల్లా రిసోర్స్ పర్సన్ పి తిరుపతిరెడ్డి మహేందర్ రెడ్డి నవీన్ కుమార్, కిరణ్ కుమార్ మరియు నర్మద పాల్గొన్నారు.

# కొండపోచమ్మ హుండి ఆదాయం రూ. 12 లక్షలు

జగదేవపూర్: ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండలం తిగుల్ నర్సాపూర్ లో గల కొండపోచమ్మ హుండి ద్వారా వచ్చిన ఆదాయాన్ని విడతలవారీగా భక్తుల సౌకర్యార్థం ఖర్చు చేస్తామని ఆలయ ఈవో రవికుమార్ తెలిపారు. జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ నర్సాపూర్ లో గల ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ ఆలయంలో బుధవారం దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి ఈవో రవికుమార్ పోలీస్ సిబ్బంది సమక్షంలో ఉండి ఆదాయాన్ని లెక్కించారు.ఈ సందర్భంగా ఈవో రవికుమార్ మాట్లాడుతూ జాతర ఉత్సవాల్లో భాగంగా నాలుగు వారాలకు సంబంధించిన ఉండి ఆదాయాన్ని లెక్కించగా సుమారుగా ?12 లక్షల 80 వేల 943 రూపాయలు వచ్చినట్లు తెలిపారు.వచ్చిన ఆదాయాన్ని ప్రజ్ఞాపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లోని అమ్మవారి ఖాతాలో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. జాతర ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కోరిని కోరికలు తీర్చే కొండపోచమ్మ తల్లి భక్తులందరినీ సుఖసంతోషాలతో దీవించాలని కోరుతున్నట్లు మన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ రజిత రమేష్ డైరెక్టర్లు నరేష్ ఆశయ్య ఆలయ సిబ్బంది మహేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి కనకయ్య యాదగిరి అంజయ్య సుధాకర్ హరిప్రసాద్ చిన్న చందు రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిపిఎం ను ఎన్నికల్లో గెలిపించండి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**



**చేర్యాల ఫిబ్రవరి 12:**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.చేర్యాల లోని స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశం లో మల్లారెడ్డి మాట్లాడుతూ పోరాడే గొంతుకలను స్థానిక ఎన్నికల్లో గెలిపించడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.ప్రజకు త్రాగు,సాగు నీరు అందించాలని,ఉపాధి హామీ కూలీల సమస్యలపై,రైతాంగ సమస్యల పరిష్కారం కోసం గిట్టు బాటు ధరలు కల్పించాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవక తవకలు,అవినీతి పై,బీడి కార్మికులు,హమాలీ,భవన నిర్మాణ కార్మికుల సమస్యల పై స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని పోరాడే గొంతు కులం కనిపించడం ద్వారా సమస్యలు వెలుగులోకి వస్తాయని పోరాడి పరిష్కారం చేస్తారని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బండకింది అరుణ్ కుమార్, బడ్డిపడగా కృష్ణ రెడ్డి, చొప్పరి రవికుమార్, తాడూరి రవీందర్, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్వోత్తమ్ రావు దశ దిన కర్మ కు హాజరైన మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి)**

హవెలిఘనపూర్ మండలం సర్దన గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ రాజేశ్వరరావు తండ్రి సర్వోత్తమ్ రావు ఇటీవల మృతి చెందాడు. బుధవారం రోజు సర్వోత్తమ్ రావు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ శాసనసభ్యురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి . వీరి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యం. దేవేందర్ రెడ్డి, తాజా మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు. సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ వైస్. ఎంపీపీ రాధాకృష్ణ యాదవ్, నాయకులు సతీష్ రావు, సత్యవర్ధన్ రావు,మ్యాకల. సాయిలు, రామచంద్ర రెడ్డి, నరేందర్ రెడ్డి, సాప. సాయిలు, వినయ్,రంజిత్, లడ్డు నాయక్ తదితరులు ఉన్నారు.

# గ్రాడ్యుయేట్స్ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేస్తా






**-పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మహమ్మద్ ముస్తాక్ అలీ**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

నిరుద్యోగులకు అండగా ఉంటానని, గ్రాడ్యుయేట్స్ వెల్ఫేర్ ఫండ్ ను అధిక నిధులతో ఏర్పాటు చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి మహమ్మద్ ముస్తాక్ అలీ అన్నారు. ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే చిన్న చిన్న కంపెనీలకు ప్రోత్సాహాలు అందించి ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తా అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులలో సబ్జెక్టుల వారిగా మేధావులను గుర్తించి ప్రభుత్వ కోచింగ్ సెంటర్లలో వారికి అవకాశం కలిపిస్తానని అన్నారు. ప్రభుత్వం నుండి నియామకం అయ్యే ఉద్యోగాలలో ఎలాంటి అవినీతి జరగకుండా చర్యలు చేపడతానని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం నిరుద్యోగులు ఏ విధంగా కష్టపడుతున్నారో తనకు తెలుసునని, రెండు పూటలు కూడా సరిగా తినకుండా చదువుతున్నారని, వారికి న్యాయం జరిగే విధంగా తనవంతుగా సహకరిస్తానని అన్నారు. ఈనెల 27న జరిగే పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. తాను ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల ప్రాంత రైతాంగానికి తపాస్ పల్లి నీటిని విడుదల చేయాలి

**-జేఏసీ చైర్మన్ డా. ఆర్. పరమేశ్వర్**

**చేర్యాల ప్రజాజ్యోతి :**



చేర్యాల ప్రాంత ప్రజల కోసమే నిర్మించబడిన తపాస్ పల్లి రిజర్వాయర్ నీటిని, ఈ ప్రాంత చెరువుల కుంటలు నింపాలని జేఏసీ చైర్మన్ డా. రామగళ్ల పరమేశ్వర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం చేర్యాల పట్టణంలో జాక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత రైతుల అభివృద్ధి సంక్షేమం కోసమే నిర్మించబడిన తపాస్ పల్లి రిజర్వాయర్ నీటిని ఈ ప్రాంత రైతుల ప్రయోజనాలకే ఉపయోగించాలి తప్ప ఈ ప్రాంత రైతుల పొలాలను ఎండబెట్టి ఇతర ప్రాంతాలకు తరలిస్తే జేఏసీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. భూగర్భ జలాలు అడుగంటి పోయి పొలాలు ఎండి పోతున్నాయని వెంటనే నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులను ఏకం చేసి ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు పుర్మ ఆగంరెడ్డి, అందె బీరయ్య, అందె అశోక్, మల్లిగారి యాదయ్య, బుట్టి సత్యనారాయణ, తడక లింగమూర్తి, పాల లక్ష్మీనారాయణ, ఆవుశర్ల యాదయ్య, చెరుకు రమణా రెడ్డి, రామడుగు బాలరాజు, ఈరి భూమయ్య, సనాది భాస్కర్, రామగాళ్ల నరేష్, గూడ రాజిరెడ్డి, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నెట్ వినియోగాన్ని ప్రోత్సహించడానికి అవగాహన





**మెదక్ (ప్రజాజ్యోతి )11 ఫిబ్రవరి,25**

ఇంటర్నెట్ దినోత్సవం ఘనంగా సురక్షితంగా జరిగిందని డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్స్ ఆఫీసర్ చందన ప్రియ తెలిపారు. మంగళవారం మెదక్ డైట్ కళాశాలలో ఆన్లైన్ భద్రత గురించి అవగాహన పెంచడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయ. నైక్ విభాగం సేఫర్ ఇంటర్నెట్ డే (సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం) కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నైక్ విభాగం నుండి డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్స్ అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం, ముఖ్యంగా పిల్లలు, మహిళలు మరియు యువకులలో ఇంటర్నెట్ యొక్క సురక్షితమైన మరియు బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి మరియు అవగాహన పెంచడానికి ఫిబ్రవరి రెండవ మంగళవారం ప్రపంచవ్యాప్తంగా సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సరం, "మెరుగైన ఇంటర్నెట్ కోసం కలిసి" అనే థీమ్తో 11 ఫిబ్రవరి 2025న సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవాన్ని జరుపుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో, నైక్ విభాగం నుండి డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్స్ విభాగం , రవితేజ, రాఘవ, రామ్చరణ్, కళాశాల ప్రిన్సిపాల్ ఆరిఫ్ మరియు విద్యార్థులు సహా ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందస్తుగానే ఏర్పాట్లు చేసుకోవాలి




**-జిల్లా అదన కలెక్టర్ నగేష్**

మెదక్ (ప్రజాజ్యోతి )

సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహ ణను సమర్థవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్. నగేష్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, అధికారులు, ఎంపీడీవోలు , ఎంపీఓలు, డి ఎల్ పి ఓ ల, అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని 492 గ్రామపంచాయతీల్లో 190 ఎంపీటీసీ స్థానాలు, (21 ) జెడ్పీటీసీ స్థానాలకు, ఎం.పీ.పి-21, సర్పంచ్ స్థానాలు-492, వార్డు సభ్యులు-4220 ఎన్నికలు నిర్వహించడానికి ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసుకోవా లన్నారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా ముందుకు సాగాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేసి మండల పరిషత్ కార్యాలయాల్లో నామినేషన్ల ప్రక్రియను చేపట్టాల్సి వస్తుందని తెలిపారు. తదుపరి అన్ని రకాల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు.బ్యాలెట్ పేపర్ను అభ్యర్థుల పేర్లపై తెలుగు అక్షర మాల క్రమ పద్ధతిలో ముద్రించాల్సి ఉంటుందని వివరించారు. నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచి ప్రతిరోజూ రిపోర్ట్ను అందించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిఆర్ డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంపీడీఓలు, ఎంపీఓలు, డి ఎల్ పిఓ లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాగ్రాజ్ అయోధ్యను దర్శించుకున్న సీనియర్ జర్నలిస్ట్

జహీరాబాద్, ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి న్యూస్ )

పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సంజు కుమార్ తమ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మహా కుంభ మేళను సందర్శించిపుణ్య స్నానాల ఆచరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 12 పూర్ణ కుంభమేళాలు పూర్తి అయిన తర్వాత అంటే 144 సంవత్సరాలకు ఒకసారి అలహాబాద్ లో మహా కుంభమేళా జరుగుతుందన్నారు. కుంభమేళా స్నానానికి దాదాపు 850 ఏళ్లకు పైగా చరిత్ర ఉందాని దీన్ని ఆదిశంకరాచార్య లు ప్రారంభించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. పురాణాల ప్రకారం, సాగర మథనం ప్రారంభమైనప్పటి నుంచి కుంభం నిర్వహించినట్లు చెబుతారు. కొందరు పండితులు దీన్ని గుప్తుల కాలం నుంచి ప్రారంభించినట్లు చెబుతారు. హిందూ పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు కలిసి సాగర మథనం చేశారు. ఈ సమయంలో అనేక రత్నాలు, అప్స రసలు, జంతువులు, విషయం, అమృతం వంటివి బయటికొచ్చాయి. అయితే అమృతం విషయంలో దేవతలు, రాక్షసుల మధ్య వివాదం తలెత్తింది. ఈ సమయంలో కొన్ని అమృతపు చుక్కలు భూమిపై పడ్డాయి. ఇవి ఎక్కడ పడితే అక్కడ కుంభం నిర్వహించారు. ప్రయాగ, నాసిక్, హరిద్వార్, ఉజ్జయినిలో అమృతపు చుక్కలు పడ్డాయని పురాణా ల్లో ఉన్నాయన్నారు. కోట్లాది సత్పురు షుల మధ్య స్నానం ఆచరించడం తన జీవితం ధన్యమైందని అన్నారు. అంతే కాకుండా వారణాసి అయోధ్య ఉజ్జయిని మహంకాళేశ్వరం ఓంకారేశ్వర్ ను వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు అలురే ఈశ్వర్ ప్రసాద్, సంతోష్ జన్వాడ, మహేష్ జన్వాడ, వారి కుటుంబీకులు సందర్శించి దర్శించుకున్నారు.



# ప్రమాదకరంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గేటు, గుంతలు

**-కొన్ని నేలలుగా నిరుపయోగంగా ఉన్న గుంతలు**

**-తుప్పు పడుతున్న గేటు**

**-అధికారుల నిర్లక్ష్యమా కాంట్రాక్టు నిర్లక్ష్యమా**

ప్రజా జ్యోతిబీరేగోడ్ ఫిబ్రవరి 12

మెదక్ జిల్లా రేగోడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల పహరిగోడ కట్టి ఏళ్ళు గడుస్తున్న ఇప్పటికీ గేటు అమర్చకపోవడం విశేషం అంతేకాకుండా గుంతలు తీసి వదిలేయడం దాని మరియు గేటును పక్కన పడేయడం వలన పిల్లలు ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉంది అధికారులు ప్రతిరోజు అదే దారి నుంచి నడుస్తూ చూసి చూడనట్లు ఉండటం గమనార్హం! ఇకనైనా అధికారులు స్పందించి గేటును అమర్చి పిల్లలకు ప్రమాదం నుంచి కాపాడాలని తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు





# రేగోడ్ పాఠశాలల్లో లో డీఈఓ తనిఖీ




ప్రజా జ్యోతిబీరేగోడ్ : ఫిబ్రవరి 12

రేగోడ్ మండల కేంద్రమైన ఉన్నత ప్రాథమిక పాఠశాలను బుధవారం నాడు మెదక్ జిల్లా విధ్యాధికారి రాధాకిషన్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు ఉపాధ్యాయులు తమ వృత్తిపట్ల ఆదర్శంగా ఉండాలని అన్నారు విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు పుస్తకాలను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడారు మండలంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల పనితీరుపై అయినా అసంతృప్తిని వ్యక్తం చేశారు అనంతరం విద్యాధికారి మండలంలోని ఉపాధ్యాయులందరూ విధుల గురించి అడిగితే ఏదో ఒకటి చెప్పి సమాధాయించుకోవడం మానుకోవాలని అన్నారు అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ ఉద్యోగం చేయాలని లేదా ఇంటికి పోతారా అంటూ అగ్రహం అయ్యారు స్థానిక ఉన్నంత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది పాఠశాల అవసరం లేదా అని ప్రశ్నించారు ఇకనుంచి రోజు ప్రార్ధన జరుగుతున్న సమయంలో ఫోటో తీసి పంపించాలని ఆదేశించారు విద్యార్థులకు ఆధార్ ఆప్ డేట్ విషయంలో ఇబ్బందులు కలగకుండా తగు సెంటర్లను ఏర్పాటు చేయనున్నామని అన్నారు రేగోడు మోడల్ కాలేజ్ బాలికల కోసం నిర్మించిన హాస్టల్ వసతి వచ్చే సంవత్సరంలో అందుబాటులోకి తేస్తామని అన్నారు సిఆర్పి సంతోష్ గుప్తా సిబ్బంది ఉన్నారుద

# ఘనంగా శివ స్వాముల మహా పడిపూజ



అల్లాదుర్గం ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం.. శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం స్వగృహంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గురు స్వాములు సదానందం స్వామి ఆధ్వర్యంలో శివుని లింగానికి రుద్రాభిషేకం, అభిషేకం, గణపతి పూజ, తదితర ప్రత్యేక పూజలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా 12 మెట్ల అలంకరించి మెట్ల పూజ నిర్వహించారు. అనంతరం 12 మెట్ల పై కర్పూరాలు పెట్టి పడి కాల్చారు.శివ స్వాములు శివనామస్మరణలతో భజనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలకిషన్, శివ స్వాములు, రమేష్, దుర్గయ్య, శివకుమార్, కురుమ బేతయ్య, బగిలి సంగమేష్, రాఘవేందర్, తదితరులున్నారు.

## పౌరులకు ఉత్తమ సేవలు అందాలు

-మీసేవ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

-ఈడీఎం సందీప్



మెదక్ (ప్రజాజ్యోతి ),12 ఫిబ్రవరి,

మీసేవ కేంద్రాల ద్వారా పౌరులకు ఉత్తమ సేవలు అందాలని ఈ.డి.యం సందీప్ తెలిపారు. బుధవారం నాడు జిల్లాలోని మీసేవ కేంద్రాలను ఈడియం సందీప్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పౌరులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని మీసేవ కేంద్రాలను పరిశీలించి సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేయడం జరిగిందన్నారు.పౌరుల దగ్గర అదనపు చార్జీలు వసూలు చేయకుండా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించడం జరిగింది అన్నారు. మీసేవ కేంద్ర సేవలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని వివరించినట్లు చెప్పారు. కార్యాలయ సిబ్బంది శశికాంత్ పాల్గొన్నారు.

## కౌడిపల్లి లో ఘనంగా రేణుక ఎల్లమ్మ మాత కళ్యాణం బోనాలు





కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12



కౌడిపల్లి మండల కేంద్రమైన కౌడిపల్లిలో మల్లికార్జున స్వామి ఆలయం వద్ద గోకుల్ యాదవ సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న జాతర ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున ఒగ్గు శేఖర్ బృందం కళాకారులతో రేణుకా ఎల్లమ్మ మాత కళ్యాణం ఘనంగా నిర్వహించారు సాయంత్రం అమ్మవారికి బోనాల ఊరేగింపు జరిపారు కార్యక్రమంలో గోకుల్ యాదవ సంఘం సభ్యులు గ్రామ ప్రముఖులు పెద్దలు చిన్నలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

-తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన బంజారా నాయకులు...



అల్లాదుర్గం ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)

యావత్ బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఫిబ్రవరి 15 నాడు దేశవ్యాప్తంగా సెలవుదినంగా ప్రకటించాలని కోరుతూ గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకులు విస్లావత్ గోపాల్, బంజారా సేవాలాల్ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకులు మునోత్ దశరథ్,లు కోరుతూ బుధవారం నాడు మండల కేంద్రమైన అల్లాదుర్గం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని పలుమార్లు ముఖ్యమంత్రులు, మంత్రులకు, వివిధ అధికారులకు వినతి పత్రాలు అందజేసి మొరపెట్టుకున్న ఫలితం లేకపోయిందన్నారు. ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు మారుతున్న గిరిజనుల డిమాండ్లను నెరవేర్చడంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రపంచ జనాభాలోనే అత్యధిక జనాభాను కలిగి ఉన్న బంజారాల పట్ల వివక్ష చూపటం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందిస్తూ ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి ని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు కిషన్, రంగులాల్, రాజు, లతోపాటు వివిధ కులాలకు అతీతంగా నాయకులు నాగయ్య ,రోహిత్,అలిమ్ తదితరులు మద్దతు తెలిపారు.

# నిమిషం పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండదు



-జిల్లా కలెక్టర్ కు వివరించిన

-జోన్ సిఈ ,ఎస్ ఈ శంకర్

-విద్యుత్తు వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తవద్దు

-రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి


-జిల్లా ఎస్ ఈ శంకర్



మెదక్ (ప్రజాజ్యోతి ),12 ఫిబ్రవరి-25 ,

మెదక్ జిల్లాలో నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.జిల్లాలో మెదక్? పట్టణం, బాలానగర్?లో కొత్త విద్యుత్తు సబ్?స్టేషన్ల ఏర్పాటు నిమిషం కూడా విద్యుత్తు అంతరాయం లేకుండా సమ్మర్? యాక్షన్? ప్లాన్? ప్రణాళికపై విద్యుత్తు శాఖ రూరల్? జోన్? చీఫ్? ఇంజనీర్? ఇంజనీర్? బాలస్వామి , ఎస్సీ ఎలక్ట్రిసిటీ శంకర్ బుధవారం జిల్లా కలెక్టర్ ని కలిసి సుదీర్ఘంగా వివరించారు. అంతకుముందు మెదక్? జిల్లా విద్యుత్తు సర్కిల్? (ఎస్?ఈ) కార్యాలయంలో జిల్లా విద్యుత్తు శాఖ సూపరిం టెండెంట్? ఇంజనీర్? (ఎస్?ఈ) శంకర్? ఆధ్వర్యంలో జిల్లాలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలతో సమ్మర్? యాక్షన్? ప్లాన్?లో భాగంగా చీఫ్? ఇంజనీర్? బాలస్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్? ఇంజనీర్? బాలస్వామి మాట్లాడుతూ మెదక్? జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు వేసవి కాలం దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు అవసరమైన ప్రణాళిక సిద్దం చేసినట్లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం నిమిషం పాటు కూడా విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారుల నుంచి మొదలుకొని గ్రామంలోని ప్రతి ఒక్క సిబ్బందికి అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే వేసవి కాలం దృష్ట్యా విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు బాలస్వామి . కలెక్టర్కు వివరించారు. మంగళవారం ఒకే రోజు 7.88 మిలియన్? యూనిట్లు (ఎంయూ) విద్యుత్తు వినియోగం జరిగినప్పటికీ పూర్తి స్థాయిలో అందించడం జరిగిందని... అదే విధంగా 10 జిల్లాలో 90 ఎంయూ విద్యుత్తును సైతం సరఫరా చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు చీఫ్? ఇంజనీర్? బాలస్వామి పేర్కొన్నారు. మెదక్? జిల్లాలోని అన్ని సబ్?స్టేషన్ల ద్వారా పూర్తి స్థాయిలో విద్యుత్తు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 1912కు మరింత ప్రచారం కల్పించాల్సిన? అవసరం ఉందని దీని ద్వారా విద్యుత్తు వినియోగదారులకు ఇరవై నాలుగు గంటల పాటు ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మెదక్? జిల్లాలోని మెదక్? పట్టణంలో, మెదక్? మండలంలోని బాలానగర్?లో 33/11 కేవీ విద్యుత్తు సబ్?స్టేషన్లను నిర్మించడం జరుగుతుందని అందుకు మెదక్? పట్టణానికి మూడెకరాల్లో, బాలానగర్? సబ్?స్టేషన్?కు ఎకరా స్థలం సేకరణ కూడా జరిగిందని చీఫ్? ఇంజనీర్? బాలస్వామి వివరించారు. దీంతో పాటు జిల్లాకు అవసరమైన అదనపు విద్యుత్తు ట్రాన్స్?ఫార్మర్లు, పీటీఆర్?లు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే మెదక్? జిల్లాలో విద్యుత్తు సామాగ్రి స్టోర్స్? కూడా అతి త్వరలోనే రానుందని దీంతో ఏమైనా సమస్యలు, అవసరమైన విద్యుత్తు సామాగ్రి ఉంటే దూర ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడ నుంచే తీసుకోవడానికి వీలుంటుందని చీఫ్? ఇంజనీర్? బాలస్వామి తెలిపారు. అలాగే జిల్లాలో ఎక్కడైనా విద్యుత్తు మీటర్లు పాడైనా, ఇబ్బందులు తలెత్తినా సంగారెడ్డి వెళ్ళాల్సిన పరిస్థితి ఉందని మీటర్? టెస్టు ల్యాబ్? (ఎంటీఎల్?)ను మెదక్? జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. మెదక్? జిల్లాలో నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్తు అందచేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహించాలని... అలాగే ఈ మూడు నెలల పాటు వేసవిలో అందరికీ అందుబాటులో ఉండి సేవలందించాలని చీఫ్? ఇంజనీర్? బాలస్వామి సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మెదక్? జిల్లాలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుంటను కబ్జా చేయొద్దని గ్రామస్తులు కలెక్టర్ కు వినతిపత్రం







**-ఎస్పీ కార్యాలయం వారు కుంట ను కబ్జా చేస్తే ఆందోళన తీవ్రం చేస్తాం**

**-పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం**

**-ఔరంగాబాద్ గ్రామస్తులు**

మెదక్ ( ప్రజాజ్యోతి )

నూతన జిల్లాలను ఏర్పాటు చేసిన సమయంలో మెదక్ జిల్లాను కూడా ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీస్ అధికారి కార్యాలయాల నిమిత్తం ఔరంగాబాద్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 78 అందు, సుమారు 76 ఎకరాల భూమిని 36 మంది రైతుల వద్ద నుండి తీసుకొని ప్రభుత్వం అక్కడ ఆ కొనుగోలు చేసిన స్థలం లో జిల్లా కలెక్టర్ కార్యాలయం,ఎస్పీ కార్యాలయల నూతన భవనాలను నిర్మించారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కార్యాలయమునకు అనుకొని వెనుక భాగంలో స్మశాన వాటిక మరియు ఇప్పవాణి కుంట ఉన్నది. స్మశాన వాటిక స్థలము మరియు ఇప్పవాణి కుంట ను కార్యాలయంలో నిర్మించేటప్పుడు ఔరంగాబాద్ గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం ప్రభుత్వానికి ఇవ్వలేదు.ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ సమయంలో కూడా ఆర్డిఓ, ఎమ్మార్వో, సర్వేయర్ పంచనామ పత్రాలలో కూడా ఇప్పవాణి కుంటని మినహాయించి కుంట తర్వాత ఉన్న భూమిని జిల్లా కలెక్టర్ ఎస్పీ కార్యాలయం కొరకు ఇచ్చినామనీ తెలిపారు. మా గ్రామంలో చనిపోయిన వారిని దహన సంస్కారాలు చేసి కుంటల తదుపరి కార్యక్రమాలు చేస్తాము. అందుకోసం అట్టి కుంటను ప్రభుత్వం వారికి ఇవ్వలేదు. కుంటపైన ఆధారపడి కుంట కింద వ్యవసాయ భూములు ఉన్న రైతులు పంటలు పండించుకుంటూ, పశు వులకు నీరు త్రాగడానికి ఉపయోగించుకుంటున్నాము.ప్రస్తుతం జిల్లా ఎస్పీ కార్యాలయం కొరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు జిల్లా ఎస్పీ కార్యాలయం వెనుక భాగంలో ఉన్న ఇప్పవాణి కుంటను పోలీసు అధికారులు పూర్తిగా కబ్జా చేసి కుంట లోకి గ్రామస్తులు వెళ్లకుండా కడీలతో ఫెన్సింగ్ వేసి అడ్డుకుంటున్నారు. ఇప్పవాణి కుంటను పోలీస్ అధికారులు కబ్జా చేసుకోవడం వలన మా ఔరంగాబాద్ గ్రామంలో చనిపోయిన వారి దహన సంస్కారాలు చేసి తదుపరి కార్యక్రమాలు చేయుటకు అనేక ఇబ్బందులు పడుతాము. అలాగే కుంట కింద వ్యవసాయ భూములకు నీరు అందదు మా గ్రామంలో ఉన్న పశువులకు త్రాగడానికి నీరు దొరకదు. ఈ విధంగా ఆక్రమిస్తున్న కుంటను మాకు అప్పచెప్పాలని జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వోలకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు. తక్షణమే ఈ అక్రమ నిర్మాణాలు ఆపకుంటే గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున అడ్డుకొని, ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్ చేస్తున్న దొంగదీక్షలను రైతులెవ్వరు కూడ నమ్మరు

**-రైతుల నుంచి వేల ఎకరాల భూమిని లాక్కున్న మోసగాళ్లు**

**-విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

తాండూర్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి:-




బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన దొంగ దీక్షను రైతులెవ్వరు కూడా నమ్మే పరిస్థితిలో రేలేరని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. తాండూరు మండల పరిధిలోని డీసీఎంఎస్ నూతన గోదంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని చెప్పారు. పదేండ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రూ 10 కోట్ల రుణం కూడ రైతులకు మాఫీచేయలేక పోయారని విమర్శించారు. కేవలం ఏడాది కాలభంలోనే రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీని చేసి రైతుల ఖాతాలో నేరుగా జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికె దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం గృహ అవసరాల కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తో పాటు 500 కే గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంటి సంక్షేమ పథకాలు అందిస్తూ రైతుల కోసం నిరంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారన్నారు. ప్రస్తుతం జరగనున్న మూడు ఎమ్మెల్సీ స్థానాలను సైతం కాంగ్రెస్సే కైవసం చేసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక మోసపు దీక్షలు చేస్తూ రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మనశ్శాంతి

**-పురోహితులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ**

**-ఘనంగా శివ స్వాముల మహా పడిపూజ**



నారాయణఖేడ్:

ఆధ్యాత్మిక చింతన తోనే మనశ్శాంతి ఉంటుందని ప్రతి ఒక్కరు భగవాన్ నామస్మరణం చేయాలనిపురోహితులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ అన్నారు . బుధవారం మండలంలోని గంగాపురం గ్రామంలో రాత్రి మహా పడిపూజ కార్యక్రమం శివస్వాముల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైదిక పురోహితులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, రుద్రాభిషేకం,అష్టోత్తర శతనామావళి, సహస్రనామావళి, భజన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడు వ్యాసానాలకు దూరంగా ఉండి మంచి మార్గములో నడవాలని అప్పుడే మన కుటుంబాలు బాగు పడతాయని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వివిధ మండలాల శివ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గంగాపూర్ శివ స్వాముల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# వధువుకు పుస్తె మెట్టెలు పంపిణి



కొల్చారం (ప్రజాజ్యోతి )

పేదింటి బిడ్డల పిల్లల పెళ్లిళ్లకు తన వంతు సాయం చేస్తున్న మనసున్న మారాజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి బుధవారం నాడు కొల్చారం గ్రామంలో చింతల మల్లమ్మ శ్రీనివాస్ దంపతుల కుమార్తె వివాహానికి తనవంతుగా పుస్తెమెట్టలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పంతులు హరీష్ , బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి,కొల్చారం బూత్ అధ్యక్షులు సంతోష్, నర్సాపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దుర్గ ప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షులు రాజిగారి కృష్ణ, బిజెపి నాయకులు, భూపాల్ , చింతల కృష్ణ, బానయ్య,తదితరులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## పాస్టర్ పద్మాకర్ కుమారుడి వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):**

బుధవారం వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని గౌలికర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పాస్టర్ పద్మాకర్ కుమారుడి వివాహానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు వికారాబాద్ బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండల బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ వికారాబాద్ మండల బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, నాయకులు గాండ్ల మల్లికార్జున్, రమణ, సుభాన్ రెడ్డి, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు గిరీష్ కొఠారి, షఫీ బిటిఎస్ నరసింహ, మర్పల్లి జైపాల్, సందీప్, వెంకటపూర్ తండా శీను తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం నిలువచేసే గోదాం ను ప్రారంభించిన ఎమ్మెల్యే


**-2వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సామర్థ్యం కలది**

**-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూర్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :-**

తాండూర్ నియోజకవర్గ రైతులకు ధాన్యంను నిల్వ చేసుకోవడం కోసం రెండు కోట్ల నిధులతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఎల్మకన్య కోపరేటివ్ సొసైటీ ద్వారా రైతుల ధాన్యం నిలువ కోసం గోదాం నిర్మించడం జరిగిందన్నారు. రెండు ఫెయిల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువ చేసే సామర్థ్యం గల గోదాంను బుధవారం రోజు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు కోట్ల నాబార్డ్ నిధుల ద్వారా నూతనంగా నిర్మించిన ఎల్మకన్య కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సహకారంతో నూతనంగా నిర్మించిన గోదాం తో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి , డైరెక్టర్లు, సీఈవో శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం





**యాలాల్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి**

యాలాల మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో రేణుక శాంతి కుమార్ దంపతుల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా కన్నుల పండుగ జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి గారి అనుగ్రహానికి పాత్రులయ్యారు. మంగళ వాయిద్యాలు పేద మంత్రాల నడుమ అర్చకులు బిచ్చయ్య స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. మహామండపంలో పార్వతీ, పరమేశ్వరులను పట్టువస్త్రాలు, బంగారు, ముత్యాలు, వజ్రాభరణాలు, వివిధ రకాల పూలమాలలతో దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేకసేవలో తీర్చిదిద్దారు. అలంకార సేవ, శివపార్వతుల కల్యాణ పట్టువస్త్రాలను వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాలతో తిరువీధుల్లో ఊరేగించిన అర్చకులు దేవాలయ బాహ్యప్రాకార మండపంలోని కల్యాణమండపంలో వేదికపై అధిష్ఠింపజేశారు. సకల విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడికి తొలిపూజలతో అర్చకులు కల్యాణతంతు ప్రారంభించారు. నూతన వధూవరులు పర్వతవర్ధినీ అమ్మవారు, రామలింగేశ్వరుడికి కల్యాణ పట్టు వస్త్రాలను అందజేశారు. పరమేశ్వరుడికి యజ్ఞోపవీతధారణ పర్వాలు జరిపిన అర్చకులు జీలకర్రబెల్లం, కన్యాదానతంతు నిర్వహించారు. వేదపండితులు నిర్ణయించిన సుముహూర్తంలో అమ్మవారి మెడలో పరమేశ్వరుడు మాంగల్యధారణ చేశారు. స్వామి, అమ్మవార్ల శిరస్సులపై ముత్యాల తలంబ్రాలను అర్చక, వేద పండితులు వేదోక్త పఠనాల నడుమ అలంకరింపజేసే ఆధ్యాత్మిక ఘట్టాలు భక్తుల జయజయ ధ్వానాల నడుమ వైభవంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో గురు స్వామి నరసింహులు, శివ స్వామి, మాధవరెడ్డి తదితరు పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీపై స్ప్రింక్లర్స్






**-రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి**

**-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూర్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :-**

గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి సబ్సిడీ పరికరాలు ఇవ్వలేదని ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 75 శాతం రాయితీతో స్ప్రింక్లర్స్ అందచేయడంజరుగుతుందన్నారు.బుధవారం రోజు తాండూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి తాండూరు మండల పరిషత్ ప్రతి అధికారి యంఎ సత్తార్ ఆధ్వర్యంలో రాయితీపై మంజూరైన స్ప్రింక్లర్స్ ను 136 మంది రైతులకు మంజూరైన రొంటా ఇరిగేషన్ కంపెనీకి చెందిన తుంపర సేద్య యూనిట్లను తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాయితీలకు చోటే లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాయితీలు పునః ప్రారంభం శుభ సూచకమన్నారు. రైతులు తక్కువ నీటితో ఎక్కువ భూమిని సాగు చేయడానికి ఉపయోగకరంగా ఉండే తుంపర సేద్యపరికరాలు రైతులకు ఎంతో ఉపయోగక రమన్నారు.ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను రైతులందరూ కూడ సద్వినియోగం చేసుకోవాల నిపిలుపు నిచ్చారు.రూ 27 వేల విలువచేసే పరికరాలకు రైతుల వాటా కింద 7 వేల 500 చెల్లించాలన్నారు. ఈ కార్యక్ర మంలో డిసిసిపి వైస్ చైర్మన్ రవి గౌడ్, ఉద్యానవన శాఖ అధికారులు. తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థలఎన్నికల్లోయువతకు ఎక్కువప్రాధాన్యత ఇవ్వాలి యూత్ ప్రభంజనం వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్

**బషీరాబాద్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ఎంపిటిసి జడ్పిటిసి స్థానాలు యువతకు ఎక్కువ స్థానాలు కేటాయించాలి యూత్ ప్రభంజనం అధ్యక్షుడు శ్రీనివాస్ ఒక ప్రకటనలో అన్నారు సందర్భంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు ఒక వజ్రాయుధం లాంటిది కాబట్టి ఇన్ని రోజులు పదవులు పొందినవారికి రెస్టు ఇచ్చి యువతకు,కొత్తవారికి ఎక్కువ సీట్లు కేటాయించాలని అన్ని పార్టీ నాయకులకు యూత్ ప్రభంజనం ద్వారా కోరుతున్నాను ముఖ్యంగా పార్టీ కోసం నాయకుల కోసం పనిచేసిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తించాలని కోరారు మరియు యువతకు కొత్తవారికి ప్రోత్సహించి గ్రామాల్లో మండల స్థాయిలో మందుకు డబ్బుకు లోబడకుండా మందు డబ్బుతో ఓటుని కొని పదవి పొందుదాం అనుకుంటున్నావారికి అది అక్రమ డబ్బు ప్రజల పైన సంపాదించిన సొమ్ము డబ్బు మందు ఎంత ఇచ్చిన తీసుకొని ఒక మంచి నాయకునికి ప్రజల తరపున పోరాడుతున్న వారికి సేవా భావం కలిగిన యువతకు మద్దతిచ్చి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను. ఒక్కసారి రాగ్ స్టెప్పు తీసుకొని మీ ఓటును మోసగాళ్లకు వేస్తే ఐదు సంవత్సరాలు అనుభవించవలసి వస్తది ముఖ్యంగా యువత పాత్ర చాలా కీలకం యువత అంతా మంచిగా ఆలోచించి ప్రలోభాలకు లొంగకుండా మన ఓటు విషయంలో మన సత్తా చాటాలని కోరుకుంటున్నాను అన్నారు.

# కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి





-బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మకమైనది

-రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం కోసం పనిచేయాలి

-కాంగ్రెస్ అభ్యర్థి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలి

-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి:-

తాండూరు మండలం అల్లాపూర్ గ్రామ సమీపంలో నూతనంగ నిర్మించిన ఎల్మకన్య కోపరేటివ్ సహకార సంఘం లిమిటెడ్ ధాన్యం నిలువ చేసే గోదాంను డీసీసీబీ వైస్ చైర్మన్ రవి గౌడ్, పలువురు నాయకులతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తాండూరు మండలానికి సంబంధించిన 19 మంది లబ్ధిదారులకు రూ 7 లక్షల 20వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా విడుదలైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కేవలం 14 నెలల కాలంలోనే గత ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్లు అప్పులను భారంగా పెట్టిన ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులను కలిసిన నా సొంత ప్రయోజనాల కోసం ఎప్పుడు మాట్లాడలేదని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి తాండూరు అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలు శాఖల మంత్రులకు వినతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కులగణన చేయడం ఎన్నో దశాబ్దాలుగా చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతం చేసిందన్నారు. కులగణన వలన ప్రజలకు కలిగే ప్రయోజనాల గురించి ప్రతి గ్రామంలో కార్యకర్తలు ప్రజలకు వివరించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమం కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ చరిత్రలోనే మొదటిసారిగా నిర్ణయం తీసుకున్నారన్నారు. దళిత సంఘాలు ఎన్నో పోరాటాలు చేస్తే కూడ గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థినే సుప్రీం అని గ్రామాలలో ఎన్ని గ్రుపులున్న పార్టీ అభ్యర్థినే గెలిపించాలన్నారు. సంవత్సర కాలంలో నియోజకవర్గానికి దాదాపు రూ 700 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. సంవత్సర కాలంలో తాండూరు మండల సమగ్ర అభివృద్ధి కోసం దాదాపు రూ 54 కోట్ల సీఎంఆర్ఎఫ్ ద్వారా దాదాపు 70 లక్షలు నిరుపేదలకు అందించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగప్ప, డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఉత్తమ్ చంద్,దార సింగ్, గుర్రంపల్లి మొగులప్ప, మాజీ ఎంపీపీ శరణు బసప్ప, రాజ్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్, ఉదయ భాస్కర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పనులకు చేయకుండానే కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వాలా

-హెచ్ఎం కు బెదిరింపులు

-కలెక్టర్ కు డీఈవోకు వినతి పత్రం అందించి ఎక్మాయి మాజీ ఎంపిటీసీ గ్రామస్తులు

బషీరాబాద్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి

పనులకు చేయకుండానే కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వాలా పాఠశాల హెచ్ఎం కు బెదిరింపులు ఇట్టి విషయంపైబుధవారం రోజు జిల్లా కలెక్టర్ డీఈఓ కు వినతి పత్రం అందించిన ఎక్మాయి మాజీ ఎంపిటిసి కాశప్ప,గ్రామస్తులు వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయి ప్రాథమిక పాఠశాల (హరిజనవాడ) లో అమ్మ ఆదర్శ పాఠశాల కింద 6,20,000 రూపాయలు కొన్ని పనులకు నిధులు విడుదలయ్యాయి ఇట్టి పనులకు గ్రామ సమాఖ్య సభ్యులైన అంబిక, స్వరూప, రేహన వీరికి పనులు చేయడానికి అప్పగించడం జరిగింది, ఇట్టి చిన్నచిన్న పనులకు ఒక లక్ష 56వేల రూపాయలు అడ్వాన్స్ గా నిధులు మంజూరు చేయడం అయినది, ఇంకా పనులు మిగిలి ఉండగానే రెండు లక్షల 13 వేల రూపాయలు డ్రా చేసుకోవడానికి ప్రయత్నించారు. చేయని పనులకు పిఆర్ ఏఈ వారికి మద్దతుగా డి ఈ ఓ ఆఫీసులో పనిచేస్తున్న రామ్ కిషోర్ అనే



అధికారి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కుమ్మకై ఆరు లక్షల ఇరవై వేల రూపాయలు ప్రభుత్వానిధులు దుర్వినియోగం చేస్తున్నారు. హెచ్ఎం కు నువ్వు కాంట్రాక్ట్ కు చెక్కు ఇవ్వకుంటే కలెక్టర్ గారితో నిన్ను సస్పెండ్ చేయిస్తామని బెదిరిస్తున్నారు కాబట్టి ఈ అధికారులపై చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టరు డిఈఓ గారికి మాజీ ఎంపిటిసి కాశప్ప గ్రామస్తులు కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యామ్, ఉశనప్ప నరసప్ప తమ్మప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 13 మంది కి బైండోవర్ కేసులు



మోమిన్ పేట్ ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి)

నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం గొలుసు దుకాణంలో మద్యం అమ్ముతున్నారని ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి బైండ్ ఓవర్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయట నుంచి తీసుకొని వచ్చి అమ్ముతున్నందుకు చలించని మద్యం అమ్మకూడదని 13 మందిపై బైండోవర్ కేసులు నిర్వహించారు మద్యమును వేరే చోట్ల నుంచి తీసుకొచ్చి అమ్మకూడదు అని అన్నారు అలా అమ్మితే వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని జైలుకు పంపడం జరుగుతుంది అన్నారుదు.

## అభివృద్ధి మరియు సంక్షేమమే మన ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుప్ ప్రసాద్



బషీరాబాద్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం అల్లాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, డైరెక్టర్ అనూఫ్ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం రోజు సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో డైరెక్టర్ అనూఫ్ ప్రసాద్ మాట్లాడుతూ బషీరాబాద్ మండలం లోని అన్ని గ్రామాల అభివృద్ధి కి కట్టుబడి ఉన్నాం అని రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం అని మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుఫ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ రాథోడ్, నర్సింహులు ,సతీష్ ,శ్రీకాంత్ ,రాములు, మణికంఠ , షెబాజ్ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తాహేర్ అలీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



పరిగి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):

పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ నాయకులు మీర్ తాహేర్ అలీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మీర్ తాహిర్ అలీ కి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవి, కృష్ణ, మౌలానా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అర్హులైన విలేఖర్లకు ఇండ్ల స్థలాలు!





-తాండూరులో తాత్కాలిక ప్రెస్ ప్రెస్ భవన్ ఏర్పాటుకు కృషి

-జర్నలిస్టులందరి బీమా సౌకర్యం కోసం ఆర్థిక చేయూత అందిస్తాం

-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :-

అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం రోజు టీయూడబ్ల్యూజే-ఐజేయూ డివిజన్ అధ్యక్షుడు పెరుమాళ్ల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన సభను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ రోడ్డు మార్గంలోని జీపీఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి టీయూడబ్ల్యూజే- ఐజేయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పట్లోళ్ల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ చారిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు తాండూరు పట్టణంలోని ప్రభుత్వ భవనంను తాత్కాలిక ప్రెస్ భవన్ ఏర్పాటు చేసేందుకు సహకరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలోని జర్నలిస్టులందరి సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు . యూనియన్ సభ్యులు కోరిన విధంగా ప్రెస్ భవన్ ఏర్పాటుకు అన్ని రకాల సహకారం అందిస్తానన్నారు. ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్న ఆ భవనాన్ని తాత్కాలిక ప్రెస్ భవన్ గార్ కేటాయించేందుకు ఉన్నత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జర్నలిస్టులకు స్థానిక తపాలా శాఖ కార్యాలయంలో ప్రమాద బీమా సౌకర్యాన్ని తనవంతుగా ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. ఈ సమాజంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కస్తూర్బా హాస్టల్ ను తనిఖీ తహశీల్దార్ వెంకటేష్



బషీరాబాద్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు కస్తూర్బా హాస్టల్ పాఠశాలను తాసిల్దార్ వెంకటేష్ మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించడం జరిగింది ఈ సందర్భంలో తహసిల్దార్ మాట్లాడుతూ వసతి గృహంలో మధ్యాహ్న భోజనం మెనూ ను తప్పక పాటించాలని నిర్వాహకులను ఆదేశించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

# పీసీసీ చీఫ్ ను కలిసి ఆర్టీఏ మెంబర్ రాజ నరేందర్ గౌడ్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ను ఆర్టీఏ మెంబర్ రాజ నరేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఆర్టీఏ సేవలు ప్రజలకు అందేలా చూడాలని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ ఆయనకు సూచించారు. కార్యక్రమంలో సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్,యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ,నగర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ప్రీతం,తదితరులు ఉన్నారు.ు

# ఘనంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలను మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రద్ధానంద్ గంజ్ లోని శివాలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులను ఏఎంసీలో గజమాలతో సన్మానించారు. కార్యక్రమం లో ఏఎంసీ వైస్ చైర్మన్,డైరెక్టర్లు,మర్చంట్ అసోసియేషన్ సభ్యులు,దడ్వాయి,హమాలీ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# దొంగతనానికి పాల్పడిన యువకుడి అరెస్టు

-బంగారు ఆభరణాలు రికవరీ

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:



జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న యువకుడిని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ సౌత్ రూరల్ సిఐ సురేష్ కుమార్ తెలిపారు. సౌత్ రూరల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 7న ఆటోనగర్ లోని ట్రిమ్స్ లో లెక్చరర్ గా పని చేసే ఇలియాస్ ఇంట్లో ఆటోనగర్ కు చెందిన అఫ్తాబ్ షేక్ అన్వర్ చోరికి పాల్పడ్డాడని సిఐ తెలిపారు. ఆనాటి నుంచి దొంగల కోసం గాలిస్తున్నామని తెలిపారు. బుధవారం ఉదయం అర్సపల్లిలోని నాలెడ్జ్ పార్క్ స్కూల్ వద్ద 6వ టౌన్ ఎస్సై వెంకట్రావ్ వాహనాలు తనిఖీ చేపట్టారని తెలిపారు. ఓ యువకుడు అనుమానాస్పదంగా నంబర్ ప్లేట్ లేని స్కూటీపై వస్తుండగా అతన్ని పట్టుకుని విచారించగా అతని ఢిక్కీ ఓపెన్ చేసి చూస్తే అందులో 9 తులాల బంగారు ఆభరణాలు గుర్తించినట్లు తెలిపారు. అవి లెక్చరర్ ఇలియాస్ ఇంట్లో దొంగతనం చేసినవేనని విచారణలో తేలిందన్నారు. షేక్ అన్వర్ నుంచి తొమ్మిదిన్నర తు లాల బంగారు ఆభరణాలు, రెండు గడియారాలు, రెండు సెల్ ఫోన్, స్కూటీతో పాటు రూ.15 వేల నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. అన్వర్ జల్సాలకు అలవాటుపడి తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతాడని సిఐ తెలిపారు. చోరీ జరిగిన వారం రోజుల్లోనే కేసు చేదించిన 6వ టౌన్ ఎస్సై వెంకట్రావ్, సిబ్బందిని అభినందించారు.

# విద్యాశాఖ మంత్రిని నియమించాలి

-పిడిఎస్ యు డిమాండ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:




తెలంగాణలో విద్యాశాఖ మంత్రి నియమించాలని, బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్ యూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఎన్.ఆర్.భవన్ కోటగల్లి ఆఫీసులో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు.) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. జాతీయ నాయకులు నామాల ఆజాద్జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్,జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. అనిల్ లు మాట్లాడుతూ సంవత్సరం పూర్తి అయినా విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం,స్వయానా ముఖ్యమంత్రి ఉండి కూడా ఏండ్లకు ఏండ్లుగా పేరుకుపోయిన పెండింగ్,రియాంబర్స్ మెంట్,స్కాలర్ షిప్ లను బకాయిల విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్యార్థులపై చిత్తశుద్ధి ఉంటే విద్యారంగ సమస్యల పరిష్కారాన్నించాలని డిమాండ్ చేశారు. రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడం వల్ల విద్యాభ్యాసం పూర్తయిన విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానంపై స్పష్టమైన వైఖరి తెలపడంలో విఫలం అవడం,కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో 5,8 తరగతులకు డిటెన్షన్ విధానం రద్దు పై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వెల్లడించాలన్నారు. కేవలం ప్రచార ఆర్భాటలు,కమిటీల నియామకాలు,ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతూన్నారు,కానీ సమస్యల పరిష్కారంలో మీ చొరవ కనిపించడం లేదన్నారు. భారత పౌరులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దుశ్చర్యలను ఖండించకుండా భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం దుర్మార్గమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాన విద్య కై ప్రభుత్వ రంగ విద్యను బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్లాలని లేనిపక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నాయకులు మమత ,నాగేష్,నసీర్,సృజన్,సునీల్,అరుణ్ ,రాజుతదితరులు పాల్గొన్నారు.

# మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డి, శుభాకాంక్షల వెల్లువ

–పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడే నిలబడే వాడే నిజమైన నాయకులు ,కార్యకర్త

–యెన్కెపల్లి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కలిసి పూలమాలతో శుభాకాంక్షలు తెలిపారు

మొయినాబాద్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)



మొయినాబాద్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దారెడ్డి వెంకట్ రెడ్డి,కి ఇటీవలే మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా మొయినాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా నియామక పత్రాలు అందజేశారు,యెన్కెపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కలిసి దారెడ్డి వెంకట్ రెడ్డికి ,శుభాకాంక్షలు తెలియజేశారు, పూలమాలలతో శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా దారెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు, బిఆర్ఎస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడే నిలబడే వాడే నిజమైన నాయకులు, కార్యకర్తలు, అని తెలిపారు, రానున్న అసెంబ్లీ ఎన్నికలలో 2028 లో బిఆర్ఎస్ పార్టీయే విజయకేతనం ఎగరవేస్తుందది. అని తెలిపారు, కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలో విఫలమయ్యిందని తెలిపారు, రైతులకు రుణమాఫీ కాలేదని, రైతులు సంతోషంగా లేరని, తెలిపారు, హైడ్రా వచ్చిన తరువాత కొంత యువత, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే వాళ్ళు, రియల్ ఎస్టేట్ లేక, చాయ్ హెూటల్లో కాలక్షేపం చేస్తున్నారని తెలిపారు, హైడ్రా వచ్చిన తరువాత భూమి కొనడానికి వచ్చినవాళ్లు, భూమి కొనుగోలు చేయడానికి, భయభ్రాంతులకు, గురి అయితున్నారు, దారెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు, మొయినాబాద్ మండల్ లో ఉండే యువత దాదాపుగా రియల్ ఎస్టేట్ పై ఆధారపడి ఉండేవాళ్ళు, కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది అని, యువత కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని తెలిపారు, రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి కచ్చితంగా వస్తుందని, దారెడ్డి వెంకట్ రెడ్డి, ఈ సందర్భంగా తెలియజేశారు, శు





భాకాంక్షలు తెలియజేసిన వారు,యెన్కెపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి రాము, కుమ్మరి శ్రీనివాస్, మైనార్టీ యూత్ అధ్యక్షులు ఎండి యూసుప్, ప్రవీణ్ రెడ్డి, ముదిగొండ సురేష్,ఈదులకంటి రవి ముదిరాజ్, సుభాష్ ముదిరాజ్, చేవెళ్ల సునీల్, డప్పు కరంచంద్, న్యాలటి విగ్నేష్,బత్తుల రాజేష్ గౌడ్, నరసింహారాజు, మహేష్ రజక్, శుభాకాంక్షలు తెలిపారు,

## చేవెళ్ల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో అసెంబ్లీ ఇన్చార్జ్ భీం భరత్ ప్రత్యేక భేటీ

మొయినాబాద్ ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి )



ముఖ్యమంత్రి స్వగృహంలో చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీం భరత్ నియోజక వర్గ ముఖ్యనాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు.వీటిలో ముఖ్యంగా నియోజక వర్గం లో మొదటినుండి కాంగ్రెస్ పార్టీ లో పని చేసిన కార్యకర్తలకు నాయకులకు, సరైన న్యాయంతో పాటు తగు గుర్తింపు కల్పించాలని భీం భరత్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినిపించారు, అదే విధంగా పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం తో కూడిన పదవులతో గౌరవించి, వారి శ్రమకు గుర్తింపుకల్పించాలని కోరినట్లు భీమ్ భరత్ తెలిపారు. మరి ముఖ్యంగా ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల లో పార్టీ పట్ల నిబద్ధత తో, చిత్త శుద్ధి తో కష్టపడి పనిచేస్తున్న వారికి కేటాయించి, వారికి తగు గౌరవాన్ని కల్పించాల్సిన ఆవశ్యకతను గౌరవ ముఖ్యమంత్రి గారికి స్వయంగా వివరించారు. తమ సమస్యలను సానుకూలంగా విని సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి గారికి చేవెళ్ల కాంగ్రెస్ కేడర్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు పత్రికా ముఖంగా తెలిపారు. ఇదే విషయం పై త్వరలో మళ్ళీ కలసి చర్చించి తమ వినతులను సానుకూలంగా పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి గా రు హామీ ఇవ్వడం పై భీం భరత్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన వెం నరేందర్ రెడ్డి గారికి, చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి రంజిత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, చేవెళ్ళ పి ఎ సి ఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, దామార్ల పల్లీ మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , శంకర్ పల్లీ మండల సీనియర్ నాయకులు బద్దం కృష్ణ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్ , చేవెళ్ళ మండల సీనియర్ నాయకులు మధుసుధాన్ , యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి, శ్రీనివాస్ , సుశాంత్ , నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ,సుభాష్ మరియు తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కళాకారులను సత్కరించిన త్రిపుర గవర్నర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలోని నర్సింగ్ పల్లి లోని ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో మా పల్లె సంస్థ పక్షాన వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాకు చెందిన కళాకారులను త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ఘనంగా సత్కరించారు. అదే విధంగా ఇందూరు అన్నమయ్య నర్సింహారెడ్డి రచించిన పాటల సీడీ శ్రీనివాసంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా సంస్కృతి పరంగా భారతదేశం అత్యంత ధనవంతమైన దేశమని అన్నారు. అందుకు కవుల కళాకారుల పాత్ర అద్వితీయమని అభినందించారు . వెంకటేశ్వర స్వామి ఆలయ కార్యక్రమాలలో కళాకారుల సహకారం అభినందనీయమని మా పల్లె ట్రస్ట్ దేవస్థానం ఆలయ ధర్మకర్త వి. నరసింహారెడ్డి ప్రశంసించారు. అనంతరం కవి,వ్యాఖ్యాత ఘనపురం దేవేందర్,ప్రసిద్ధ కూచిపూడి,ఆంధ్ర నాట్యం ఆచార్యులు జయలక్ష్మి,ప్రసిద్ధ గాయనీమని స్వప్న,ప్రముఖ రంగస్థలం సినీ నటుడు రవి,ప్రముఖ గాయకుడు సంగీత దర్శకుడు విజయ్ లను గవర్నర్ ఇంద్రసేనారెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త,ప్రముఖ నిర్మాత,తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు,జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు నరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి పరామర్శ

– పరామర్శించిన బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి



యాచారం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):

గత మూడు రోజుల క్రితం గున్గల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మేడిపల్లి నక్కర్త తాజా మాజీ సర్పంచ్ చిగురంత శ్రీనివాస్ రెడ్డి నగరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న శ్రీనివాస్ రెడ్డిని, కుటుంబ సభ్యుల్ని బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి బుధవారం సందర్శించి పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ప్రమాదం జరిగిన వివరాలను తెలుసుకున్నారు. జరిగిన పరిస్థితికి చింతించకుండా ఉండాలని ఓదార్చి కుటుంబ సభ్యులకు, శ్రీనివాస్ రెడ్డికి మనోధైర్యం నింపారు. వారంతా త్వరగా కోలుకోవాలని ఇందుకోసం మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల్ని కోరారు.